ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రెడిటేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 17 మార్చి 2026 | Tuesday 17 march 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 27 సంచిక: 310 | Vol.No 27 Issue No .310 | www.visionandhra.in

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా



హైదరాబాద్,మార్చి16 : ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

మిగతా2లో..

## సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే



- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి16 : శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ

మిగతా2లో..

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు

హైదరాబాద్,మార్చి16: శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,

మిగతా2లో..



## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు ఉన్నాయి

### వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి16 : వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో 48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విఫ్డ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక్' నౌక

మిగతా2లో..



## మార్చి 31 వరకు తెలంగాన అసెంబ్లీ

- 20న సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

మిగతా2లో..



## ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

- ఖతార్ నుంచి గ్యాస్‌తో వచ్చిన నౌక
- భారత్‌కు దక్కనున్న భారీ ఊరట



ముంద్రా,ఫిబ్రవరి 16 : మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త అందింది. ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన భారీ ట్యాంకర్ 'శివాలిక్', సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద

మిగతా2లో..

## గవర్నర్ ప్రసంగం డొల్ల...చిత్తు కాగితంతో సమానం

- కొత్త గవర్నర్‌తో అబద్దాలు చెప్పంచిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

హైదరాబాద్,మార్చి16 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు,

మిగతా2లో..



## బెంగాల్ షెడ్యూల్ విడుదల..కీలక అధికారుల బదిలీ



- డిజిపి, చీఫ్ సెక్రటరీల బదిలికి ఇసి ఆదేశాలు
- ఇసి తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ

న్యూఢిల్లీ,మార్చి16 : పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన గంటల వ్యవధిలోనే కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ సహా నలుగురు కీలక వ్యక్తులపై ఈసీ వేటు వేసింది. ఆయా పదవుల్లో కొత్తవారిని నియమించాలని ఆదేశిస్తూ బెంగాల్

మిగతా2లో..

## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ

- ఉద్యోగుల బకాయిలపై ప్రస్తావన లేదే
- గవర్నర్ ప్రసంగంపై బిజెపి పెదవి విరుపు

హైదరాబాద్,మార్చి16 : గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు గోస పడుతున్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని

మిగతా2లో..





## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

అమరావతి,ఫిబ్రవరి 16 : ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు

మిగతా2లో..

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

- అమరజీవి పొట్టి శ్రీరాములు
- నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్



అమరావతి,మార్చి16 : తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం

మిగతా2లో..

## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి16 : అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు



పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి

మిగతా2లో..

## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్,మార్చి16 : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు ఉన్నాయి

సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హాస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి. కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్‌జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్నారు. యుద్ధ పరిస్థితులకు తోడు.. పండుగ సమయం కావటంతో గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి సిలిండర్ తీసుకుంటున్నారు.

## ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణల కారణంగా ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు పొంచి ఉంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, గల్ఫ్ దేశాల నుండి భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'శివాలిక్' నౌక సురక్షితంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవడం భారత ఇంధన భద్రతకు సానుకూల సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. శివాలిక్ ఎల్‌పిజి ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుండి వేల టన్నుల ఎల్‌పీజీని మోసుకొచ్చింది. ఉద్రిక్తతల దృష్ట్యా భారత నావికాదళం గల్ఫ్ ప్రాంతంలో నిఘాను పెంచిన సంగతి తెలిసిందే. భారతీయ నౌకల ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతాపరమైన భరోసా కల్పిస్తోంది. గుజరాత్‌లోని అదానీ ముంద్రా పోర్టులో ఈ గ్యాస్ అన్-లోడింగ్ పక్రియ ప్రారంభమైంది. ఇది దేశీయ గ్యాస్ అవసరాలకు ఎంతో కీలకం. ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో సుమారు 20 శాతం ఈ జలసంధి ద్వారానే సాగుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధం వల్ల ఈ మార్గం మూసుకుపోతే అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గంలో ప్రయాణాన్ని నిలిపివేయగా, భారత్ మాత్రం తన వ్యూహాత్మక సంబంధాల ద్వారా సరఫరాను కొనసాగిస్తోంది.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్య్ర సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్య్రం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## బెంగాల్ షెడ్యూల్ విడుదల..కీలక అధికారుల బదిలీ

ప్రభుత్వానికి లేఖ పంపింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోం శాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమించింది. ఇక, రాష్ట్ర డీజీపీ పీయూష్ పాండేను తొలగించి సీనియర్ ఐపీఎస్ అధికారి సిధ్ నాథ్ గుప్తాకు ఆ బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌గా ఉన్న సుప్రతిమ్ సర్కార్‌ను తప్పించి.. అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం చేపట్టిన సమీక్ష అనంతరం వీరిని ఆ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు ఈసీ తమ లేఖలో వెల్లడించింది. తొలగించిన అధికారులను ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పోలింగ్ సంబంధిత విధుల్లోకి తీసుకోవద్దని ఈసీ ఆదేశించింది. తమ నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని, దీనిపై ఈ మధ్యాహ్నం లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.అయితే, ఈసీ చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వీధుల్లో ఆందోళన చేపడుతామని వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా రాజకీయ దుమారం రేపుతోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న లెక్కింపు ఉండనుంది. ఇదిలాఉండగా ఓటర్ల జాబితా, సవరణల వంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ

పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గందరగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచిపెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. సెంబ్లీలో తెలంగాణ గేయం తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించకుండా ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని అవమానించారని మండిపడ్డారు. ఎంఐఎం ఎమ్మెల్యేల తీరు సిగ్గుచేటన్నారు. వందేమాతరం వినడానికి ఆసక్తి లేకనా? లేక దేశభక్తి లేకపోవడమా అని ప్రశ్నించారు. వందేమాతరం గేయాన్ని అవమానపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.

రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా

రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం‘ అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గవర్నర్ ప్రసంగం డొల్ల... చిత్తు కాగితంతో సమానం

నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే లేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

# ఏపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

సూచించడంతో గంట ముందుగానే విద్యార్దులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్దులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్లు యాజమాన్యాలు విద్యార్దులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం ఆరగంట ముందు విద్యార్దులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్దులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని



ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. విద్యార్దులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# సంపాదకీయం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షియల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హార్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్ల)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హార్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

## మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

## లైఫ్ లైన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

### డాక్టర్ కూరపాటి ప్రదీప్



ఖమ్మం , మార్చి 16 ( విజన్ ఆంధ్ర ): లైఫ్ లైన్ ఫౌండేషన్ నిరుపేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమనిప్రముఖ పిల్లల వైద్యులు, అభయ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్.ఎస్. టీ రోడ్డులో గల అంజుమ్ క్లినిక్ ఆవరణలో నిరుపేద ముస్లిం లకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న రంజాన్ కిట్ల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని , మాట్లాడారు. తొలుత తన చేతుల మీదుగా నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ లైఫ్ లైన్ పౌండేషన్ ఏర్పాటు చేసి ,ఇటువంటి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ఇటువంటి సంస్థల అవసరం ఎంతైనా ఉందని, ఫౌండేషన్ చేసే ప్రతి మంచి పనికి తన వంతు సహాయం ,సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు , మిత్రబృందం డాక్టర్ కూరపాటి ప్రదీప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ . జానీ మియా , షేక్ .ఇమ్రాన్ , డాక్టర్. మొహమ్మద్ అల్తాఫ్ , షేక్. మన్సూర్ అలీ ,యం డి.రహీం , మీరాజోదన్ ,యం డి. ఆసిఫ్ ,మహమ్మద్ ఖదీర్ ,సుభాన్ పాల్గొన్నారు.

## టాక్య తండాలో వరస మరణాలు హృదయాన్ని కలిచివేస్తుంది

### జూలూరుపాడు మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావతు గిరిబాబు







జూలూరుపాడు మార్చి 17 (విజన్ ఆంధ్ర): జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీలోనీ టాక్య తండాలో ధరావత్ కమ్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు . పంచాయతీలోనీ టాక్య తండాలో గుగులోత్ దేశ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలల సమయంలో ఆరు మరణాలు జరిగాయని వాటి జ్ఞాపకాలు మరవలేక పోతున్నాము అని తెలిపారు .వారి వెంట బేతాళ పాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ సునీత మహేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ రెడ్డిబోయిన రాము, స్థానిక నాయకులు ధరవత్ రాంచందర్, బానోత్ బిక్కు, గుగులోత్ బిచ్చు, మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## సృష్టికర్త ఆదేశాల గ్రంథం ఖురాన్ : మౌలానా అజారుద్దీన్

ఖమ్మం మార్చి 15 ( విజన్ ఆంధ్ర): జమాతే ఇస్లామి హింద్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు. ఖురాన్ బోధనలు అనుగుణంగా జీవన పయనం సాగితే జీవన సకల రంగాల్లో అభివృద్ధి చెందవచ్చు అని తెలాంంగాణ రాష్ట్ర జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు అన్నారు. పవిత్ర రంజాన్ మాసం లో లైలతుల్ ఖద్ర్ రాత్రి అన్వేషణ. సందర్భంగా స్థానిక కొత్తగూడెం జిల్లా బస్ డిపో ప్రాంతం లోని "బైతుల్ నూర్ " మస్జిద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలోని సకల సమస్యలు పరిష్కారం ఖురాన్ బోధనల అర్థం చేసుకోని ఆచరించడం ద్వారానే సాధ్యం అని అన్నారు. జీవితం క్షణభంగురమని . శాశ్వత జీవితం మరణం తర్వాత జీవితం అని ఆ జీవితం కోసం ఇక్కడ సకల రంగాల్లో చెడును, ఆధర్మ పనుల నుంచి దూరంగా ఉండేలా ఉపవాసాలు శిక్షణ గరుపుతాయని అన్నారు. రంజాన్ మాసం లో అవతరించిన ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేసి, దైవభీతి ఆధార సత్ సమాజ నిర్మాణం గావించాలని కోరారు. సమాజంలో అశాంతి అధర్మ



పనులు దూరం కావాలని కులమతాలకు అతీతంగా మానవ సమాజ కలిసి మెలిసి అన్నదమ్ముల్లా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మౌలానా మునవ్వర్ హుస్సేన్ అధ్యక్షులు నహీం ఖురేషీ, జమాతే ఇస్లామి సభ్యులు షారుఖ్ యజ్దాని, రియాజ్, జహంగీర్, రబ్బానీ, రహీం సాబ్, అబ్దుల్ బాసిత్, ఖుత్బుదీన్. తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల విజ్ఞానయాత్ర

ఖమ్మం మార్చి 15 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ మహిళా కళాశాల, ఖమ్మం భౌతికశాస్త్ర విభాగము మరియు జంతుశాస్త్ర విభాగ విద్యార్థినులు ప్రిన్సిపాల్ భానోత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా పాల్వంచలో గల,కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ను,కిన్నెరసాని వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శంచారు. విద్యార్థినులు ముందుగా బొగ్గుతో కరెంట్ ఉవ్పత్తి చేస్తారో, కె.టి.పి.స్ స్టేజ్ 7 ను సందర్శించి తెలుసుకు న్నారు. బొగ్గును వివిధ ప్రాంతాల నుంచి రైళ్ల



ద్వారా సేకరించి, బొగ్గును కన్వేయర్ బెల్ట్ ద్వారా పంపించి పెద్ద పెద్ద బొగ్గు ముక్కలను సన్నని పౌడర్ గా మార్చి, దాన్ని బ్రాయిలర్లో మండించి, నీటిని నీటి ఆవిరిగా మార్చి వచ్చిన స్టీమ్ తో, టర్బైన్ ని తిప్పి , అయస్కాంత క్షేత్రం ద్వారా ద్వారా కరెంట్ ఎలా జనరేట్ అవుతుందో శ్రీ కోటేశ్వరరావు ఏ డి గారు వివరిస్తుండగా అన్ని ప్రదేశాలు వివరంగా చూశారు. కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్ని మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందో గమనించారు.రెండవ అంతస్తులో ఉన్న టర్బైన్ ఎలా పనిచేస్తుందో వివరంగా తెలుసుకున్నారు. చివరలో కూలింగ్ టవర్ ను సందర్శించి కూలింగ్ టవర్ ఎలా పనిచేస్తుందో గమనించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థినులు పాల్వంచలో గల కిన్నెర సాని అభయారణ్యం సందర్శించారు. అక్కడ గల జింకల పార్కులో జింకలను వాటి సహజ స్థావరంలో ఎలా చక్కగా పెరుగుతున్నాయో ఆసక్తిగా గమనిం చారు. బాతుల కొలను, బోటింగ్ స్పాట్, కిన్నెరసాని డ్యాం సందర్శించారు. లేక్ మధ్యలో గల ఐలాండ్స్ ను ఆసక్తిగా గమనించారు. కిన్నెరసాని అభయార ణ్యంలో ఉన్న ఫ్లోరా మరియు ఫానా గురించి వివరంగా తెలుసుకున్నారు. ఫోర్ హార్నెడ్ ఏంటిలోప్, ఇండియన్ జాకల్, ఇండియన్ బోర్, ఇండియన్ స్లాత్ బియర్, బ్లాక్ బక్, సాంబార్ డీర్, స్పాటెడ్ డీర్ వివరాలు తెలుసుకున్నారు. అభయారణ్యంలో గల మొక్కలను ఆసక్తిగా గమనించారు. గురువింద, పెద్ద మాను, వేప, గుగ్గిలం, మర్రి, మేడి, కొండవేప, పెదనేలి, కొరివి, విప్ప, ముసిడి, నేరేడు చెట్లను ఆసక్తిగా గమనించారు. ఈ విజ్ఞాన యాత్రలో భౌతిక శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రామిశెట్టి ప్రవీణ్, శ్రీమతి సావిత్రి మరియు జంతు శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రవిశంకర్, శ్రీ రామ కుమారస్వామి డిగ్రీ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

ఊట్కూర్, మార్చి 16 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని మల్లేపల్లి సర్పంచ్ కథలప్పఅన్నారు. సోమవారం ఊట్కూర్ మండల పరిధిలోని మల్లేపల్లి యుపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో కృషి చేస్తుందనిఅన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను చదువుతోపాటు వివిధ రంగాల్లో తీర్చిదిద్దాలనిఅన్నారు. ప్రైవేటు పాఠశాలకు విధిగా విద్యార్థులకు విద్యాబోధనలు చేపట్టి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలు మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అంతకుముందు గ్రామంలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయా అవార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు



అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రతి ఒక్కరు గుర్తించాలి



ఊట్కూర్, మార్చి 16( విజన్ ఆంధ్ర): గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించాలని కార్మికుల సేవల వల్లే పల్లెలు పరిశుభ్రంగా ఉంటున్నాయని అమీన్ పూర్ సర్పంచ్ టప్ప నాగేష్ అన్నారు. సోమవారం ఊట్కూర్ మండల పరిధిలోని ఆమీన్ పూర్ లో గ్రామపంచాయతీ కార్మికులకాళ్లుకడిగిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీల్లో చెత్తాచెదరం తొలగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో జిపి కార్మికుల సేవలు కీలకమని అన్నారు. ప్రతి వార్డు వార్డుకు వెళ్లి డ్రైనేజీలు శుభ్రం చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ కార్మికుల సేవలను గుర్తించడంతోపాటు వారిని గౌరవించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనిఅన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి- ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంత్రివాకిటి శ్రీహరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో ప్రజలు రోడ్లపై చెత్తాచెదరం వేయకుండా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఇన్‌స్పెక్టర్‌గా చింత శంకరయ్య బాధ్యతలు స్వీకరణ

బోడుప్పల్,మార్చి15(విజన్ ఆంధ్ర): మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా చింత శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అధికారుల బదిలీలలో భాగంగా అల్వాల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఆయనను మేడిపల్లి ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం చింత శంకరయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. చట్టం-సమాధానాలను కాపాడటంతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులతో సహకరిస్తే నేరాలను అరికట్టడం మరింత సులభమవుతుందని ఆయన




తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన చిత్రపటంతో కలెక్టర్ కు తపస్ స్వాగతం



నారాయణపేట మార్చు 16 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ జిల్లా శాఖ పక్షాన పూల మొక్క, తపస్ డైరీ, ఈరోజు బాధ్యతలు స్వీకరించి మొదటి సంతకం చేస్తున్న చిత్రపటం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో నారాయణపేటను అగ్రస్థానంలో నిలుపుటకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ఈరోజు బాధ్యతలు స్వీకరించిన చిత్రపటాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ రవీందర్ జిల్లా నాయకులు సీతారాములు శ్రీనివాస్ రెడ్డి మండల సాయి నాయకులు చిన్న నరసింహులు అశోక్ రెడ్డి, జగదీష్, వెంకటేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ అక్కడి నుంచి నేరుగా కొత్త కలెక్టరేట్ భవన సముదాయం వద్దకు వెళ్లి ఇప్పటి దాకా జరిగిన నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రధాన రహదారికి కలెక్టరేట్ భవన సముదాయం వరకు మొరం మట్టి లెవెల్ చేయాల్సి ఉందని ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ కలెక్టర్ కు తెలిపారు. ఎస్టిమేట్ కంటే అదనంగా నిధులు అవసరం అవుతాయని అధికారులు కలెక్టర్‌కు తెలపగా ముందే ఎస్టిమేట్‌లో అదనపు నిధుల అవశ్యకత ను పొందు పర్చాల్సి ఉండేదని ఆయన సూచించారు. భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు,ఏ ఈ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి
- కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ గా సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి...

## కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసింది...



కరీంనగర్,(విజన్ ఆంధ్ర) మార్చ్ 16: .గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు అన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు,నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీల పై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ. 12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు. చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం,అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఆరుగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని,ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్ ,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు, రాఘవ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్ నాయక్ మృతి పట్ల ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దిగ్భ్రాంతి



జన్నారం, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ మృతి పట్ల ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ మృతి పట్ల సోమవారంరోజున నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వె డ్మ బొజ్జు పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూ డు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి, సంక్షేమ కా ర్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. గోవింద్ నాయక్ తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకుంటూ ఆయన మృతి తీరని లోటని, ఆయన ఆత్మకి శాంతి కలగా లని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.


## గురుకుల విద్యాలయాల్లో నియమాలు పాటించని అధికారులపై వేటు వేయాలని కోరిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 16 మార్చి: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లలో మెనూ అమలు మరియు శుభ్రతను పాటించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కే. హైమవతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతోనిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్లో తనిఖీలు చేసినప్పుడు మెనూ ప్రకారం నాణ్యమైన మరియు ఇవ్వవలసిన పరిమాణంలోవిద్యార్థులకుఆహారమందించడం మరియు వంటగది స్టోర్ రూమ్లలోసరైనపరిశుభ్రతనుపాటించకపోవడం గమనించడం జరుగుతుందని, గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లో ప్రతిరోజు మండల స్థాయి అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ చేస్తూ విద్యార్థులకు సరైన ఆహారం అందించేలా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా అధికారులు కూడా కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. ఆదివారం రాత్రి తాను జిల్లా కేంద్రంలోని



పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ మరియు ఎస్సీ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు ఆయా హాస్టల్లో వంట గదులు మరియు స్టోర్ రూమ్ లు అపరిశుభ్రంగా ఉండడం గమనించానని అన్నారు. పోస్ట్ ట్రిక్ బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో అపరిశుభ్రత గురించి ప్రశ్నించినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలని, వాచ్ మెన్ వంట మనిషిని విధుల్లోంచి తొలగించాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనిప్రతిరోజుఫోటోలతో సహవివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా చూడాలని, గ్యాస్ కృత్రిమ కొరత రాకుండా అధికారులుపర్యవేక్షించాలని, ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మరియు జిల్లా కేంద్రంలో జిల్లా జైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీరు స్వచ్ఛతపై మిషన్ భగీరథ అధికారులు డెమో నిర్వహించి ఆర్ఓ వాటర్, బోర్ వాటర్ల కంటే మిషన్ భగీరథ నీరు ఎలాగా శుద్ధమైనదో అధికారులకు వివరించి మిషన్ భగీరథ నీటినే త్రాగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అనశ్రీఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



ఇల్లందు,మార్చి 16 (విజన్ఆంధ్ర ): ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహా పురుషులు పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హృదయాలలో అమరజీవిగా నిలిచి పోయారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని విజ్ఞాన్ విద్యాసంస్థలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ గాంధేయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా పొట్టి శ్రీరాములు దళితోద్ధారణకు కృషి చేశారని అన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ నుండి తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ చేస్తూ చేసిన త్యాగంతో 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలలో ఆయన పయనించారని, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పలుమార్లు జైలుశిక్ష అనుభవించారని తెలిపారు. పొట్టి శ్రీరాములు సమాజ సేవలో కీలకపాత్ర పోషించారని గాంధీజీ ఆశ్రమంలో చేరి హరిజనోద్ధరణ, ఖాదీ ప్రచారం కోసం కృషి చేశారని , నెల్లూరులో దళితుల దేవాలయ ప్రవేశం కోసం నిరాహార దీక్షలు చేశారని వివరించారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జన్మించారని ముంబైలో ఇంజనీరింగ్ పూర్తి చేశారని పేర్కొంటూ మద్రాస్ కేంద్రంగా ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ నుండి తెలుగు వారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 1952 అక్టోబర్ 19 తేదీన నిరాహార దీక్ష ప్రారంభించారని 58 రోజుల్లో సుదీర్ఘ దీక్ష అనంతరం 1952 డిసెంబర్, 15వ తేదీన ఆత్మబలిదానం చేసారని అన్నారు. ఆయన మరణానంతరం జరిగిన ప్రజా నిరసనలతో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 'ఆంధ్ర రాష్ట్ర' ఏర్పాటును ప్రకటించారని తద్వారా భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్, 1వ తేదీన అవతరించిందని తెలుపుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగానికి తెలుగు ప్రజలు ఆయనను "అమరజీవి" గా గౌరవించుకుంటారని తెలిపారు.

## ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయా?

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్న



ఖమ్మం బ్యూరో మార్చ్ 16 ( విజన్ ఆంధ్ర): పరిశ్రమల్లో నైపుణ్య శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ అప్రెంటిస్ షిప్ ప్రోత్సాహక పథకం (ఎన్ ఏపీఎస్) ఫలితాలపై లోక్‌సభలో చర్చ జరిగింది. పథకం అమలు పరిస్థితులు, అప్రెంటిస్ నియామకాల లక్ష్యాలు, సాధించిన గణాంకాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి..మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఆర్థిక సంవత్సరం మరియు ఈ ఏడాదికి సంబంధించి అప్రెంటిస్‌ల నియామకాలు ఎంతవరకు జరిగాయి? ఏ రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు? యువతకు ఉపాధి అవకాశాల పెంపులో ఈ పథకం ఎంతవరకు సహకరిస్తోందని ఆయన అడిగారు. దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి లిఖిత సమాధానం ఇచ్చారు. అప్రెంటిస్‌లకు చెల్లించే కనీస భృతిలో 25 శాతం వరకు (గరిష్ఠంగా నెలకు రూ.1500) కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అందిస్తోందని తెలిపారు. ఈ మొత్తాన్ని నేరుగా డీబీటీ ద్వారా అప్రెంటిస్‌ల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.

లక్ష్యాలు నియామకాలు : 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 12 లక్షలు కాగా 9.85 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 13 లక్షలు కాగా, ఇప్పటివరకు 9.24 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు చెప్పారు. ఆటోమొబైల్, సమాచార సాంకేతిక సేవలు, ఎలక్ట్రానిక్స్, రిటైల్, తయారీ, పర్యాటకం, టెలికాం, సరుకు రవాణా తదితర రంగాల్లో అప్రెంటిస్ శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. 72 శాతం అప్రెంటిస్‌లు శిక్షణ అనంతరం పూర్తి స్థాయి ఉద్యోగ అవకాశాలు పొందినట్లు వెల్లడైందన్నారు.

వ్యవస్థ బలోపేతానికి చర్యలు : అప్రెంటిస్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భృతిలో 36 శాతం పెంపు, మిశ్రమ శిక్షణ విధానం, వికలాంగులకు అవకాశాలు, కొత్త రంగాల్లో అప్రెంటిస్ అవకాశాల విస్తరణ వంటి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం

## పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి



జూలూరుపాడు మార్చి 17 (విజన్ ఆంధ్ర): జూలూరుపాడు మండలం పరిధిలో బేతాళపాడు గ్రామ పంచాయతీ లో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ సునీత మహేష్ ఉప సర్పంచ్ బత్తుల అశోక్ కుమార్ ఆధ్వర్యం లో పంచాయతీ మల్టీ పర్పస్ కార్మికులకు ఘన సత్కారం జరిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మహేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి పారిశుధ్య కార్మికులు తమ సేవలను మరువలేనివి అని అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షణకై వారు చేసిన సేవలు గ్రామ ప్రజా ఆరోగ్యానికి అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి అని అన్నారు గ్రామ రహదారుల వెంబడి చెత్తాచెదారం నీటి గుంటల వల్ల దోమల బారినపడి వ్యాధులు సోకే రోగాల బారిన పడేవారు. పారిశుద్ధ కార్మికులు గ్రామానికి ఇలా ఎన్నో రకాల సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచలతో పాటు సర్పంచ్ భర్త గుగులోతు మహేష్ వార్డు సభ్యులు ధరావత్ రామచందర్ , గ్రామ పెద్దలు రెడ్డిబోయిన రాము , పోగుల నాగభూషణం ,రేగుముడి సీతయ్య,,బానోతు బిక్కు నాయక్ ,బానోతు లక్మన్ (మోటో) , ఆరోగ్య కార్యకర్తలు గుగులోతు రీనా, ఆశ వర్కర్ గూగులోతు దీవిలి ,పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా కోసం ఇంటర్ విద్యార్థులకు యూనివర్సిటీల ఎక్స్పో

**ఎడ్యుకేషనల్ ఎక్స్ పోలో పాల్గొన్న సందీప్ యూనివర్సిటీ కరీంనగర్ డిస్టిక్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్ విద్యార్థులకు మెరుగైన కోర్సులు ఆఫర్ చేస్తుంది, సందీప్ యూనివర్సిటీ.**





కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 15 (విజన్ ఆంధ్ర): ఉన్నతమైన చదువుల కోసం ఇంటర్ ముగించుకున్న విద్యార్థులకు సువర్ణ అవకాశంగా భవిష్యత్తులో మంచి కంపెనీలో ప్లేస్మెంట్ కోసం మంచి కోర్సులను వివరిస్తూ పలు యూనివర్సిటీలు ఎక్స్పో స్టాళ్లను ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో కార్పొరేటర్ శ్రీజ అజయ్ దంపతులు ప్రారంభించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా కోర్సులను వివరించేందుకు పెద్ద ఎత్తున యూనివర్సిటీలు పాల్గొన్నాయని వారు అన్నారు. నూతన అత్యాధునికతో విలాసంతమైన 250 ఎకరాలలో విశాలమైన విద్యార్థులకు అన్ని వసతులతో సందీప్ యూనివర్సిటీ నాసిక్ మహారాష్ట్రలో అన్ని అంగులతో నిర్మాణం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో కరీంనగర్ డిస్టిక్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హెడ్ ఆఫీస్ ఇంచార్జ్ శివ గౌడ్ తో కలిసి సందీప్ యూనివర్సిటీ ఎక్స్పో స్టాళ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మెరుగైన కోర్సులు ఆఫర్ చేస్తూ సందీప్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ లో యు జి, పీజీ, పీహెచ్డీ కోర్సులను ఆఫర్స్ చేస్తూ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మిషన్స్ మరియు ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ లాంటి విద్యార్థులకు భవిష్యత్తులో ప్లేస్మెంట్ కల్పించే కోర్సులు సందీప్ యూనివర్సిటీలో బోధిస్తూ దేశంలోనే నెంబర్ వన్ యూనివర్సిటీగా నిలిచింది. సందీప్ యూనివర్సిటీ నాసిక్ మహారాష్ట్రలో విద్యార్థులకు అనేక రంగాల్లో విద్యార్థులను కోర్సులను బోధిస్తూ ప్రోత్సహిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిస్ట్రిక్ట్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్, హైదరాబాద్ హెడ్ ఆఫీస్ ఇన్చార్జ్ శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషల్ హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన



కొత్తగూడెం బ్యూరో మార్చి 17(విజన్ ఆంధ్ర): రామవరం: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని దంత, కంటి, సాధారణ వైద్యం, పిల్లల ఆరోగ్యం, ఎముకలు కీళ్ల సమస్యలు, మహిళల ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. రామవరం మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు పొందారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని స్థానికులు తెలిపారు.

## సమ్మెను జయప్రదం చేయండి

### వాల్ పోస్టర్ విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు




కొత్తగూడెం బ్యూరో మార్చి 16(విజన్ ఆంధ్ర): సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపిస్తూ గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళనలకు పిలుపునిచ్చింది. సోమవారం పివికే 5 గనిలో ఏఐటియుసి నాయకులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ నెల 17 నుంచి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి, ఏప్రిల్‌లో జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి భూక్యా రమేష్, పిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ నాగేశ్వరావు,అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి సందీప్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సాయి పవన్, రాంచందర్,సురేందర్ రెడ్డి, సంజీవ్, విక్రమ్, సుమన్, సంతానం, రామారావు, విజయ్,శ్రీను, శశి, భద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57**

**ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధికారులను అదేశించారు.**



జగిత్యాల ఆర్ సి మార్చి 16(విజన్ ఆంధ్ర ) సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంలో రాణిస్తున్న హేమాన్ష్..



నూర్యాపేట మార్చి 16 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లోని బ్రిలియంట్ చెస్ అకాడమీ మే 2006 నుండి నిరంతరాయంగా ప్రతినెల చెస్ టోర్నమెంట్లను నిర్వహిస్తుంది. ఆదివారం హైదరాబాద్ దిల్సుఖ్ నగర్ లో జరిగిన బ్రిలియంట్ చెస్ అకాడమీ వారి ఆధ్వర్యంలో మార్చి 14 15 తేదీల్లో జూనియర్స్ 15 ఏళ్ల లోపు విద్యార్థులకు నిర్వహించిన చెస్ పోటీలో 7 సంవత్సరాల బాలుడు మల్లికంటి హేమాన్ష్ 12 సంవత్సరాలలోపు గల బాలబాలికల ఆటలో రాష్ట్ర స్థాయి రెండవ స్థానంలో నిలిచాడు. హేమాన్ష్ అనే విద్యార్థికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలిచి ప్రోత్సహించడంతో చదరంగం క్రీడల్లో ప్రతిభను చూపుతూ గుర్తింపు పొందుతున్నాడు. చిన్నప్పటినుంచి చదువుతోపాటు ఆటల్లో చురుగ్గా ఉండటంతో తల్లిదండ్రులు అతనికి ఇష్టమైన చదరంగం క్రీడల్లో ప్రోత్సహించారు. పిల్లలను చిన్నతనం నుంచి కేవలం చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా వారిని ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహిస్తే చక్కగా రాణిస్తారన్నారు.

## వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి..



సూర్యాపేట మార్చి 16(విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలో గుర్రం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం సత్యనారాయణరెడ్డి, డాక్టర్లు ప్రవళిక రెడ్డి, సాయి కుమార్ రెడ్డి తో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్..



సూర్యాపేట మార్చి 16 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యలో హోటల్ 7 లో ఆగిన రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి ని సోమవారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే పరిష్కరించాలి..



సూర్యాపేట మార్చి 16:(విజన్ ఆంధ్ర): ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారుల ను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం సందర్శిస్తానని, ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 41 దరఖాస్తులు,డిడబ్ల్యుఓ 4, డిపిఓ 3, డి ఆర్ డి ఏ 3', మిగిలిన 17 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం. 68 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.అనంతరం సంబంధిత శాఖల దగ్గర ఉన్న పెండింగ్ ఆడిట్ పేరాలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఈఓ జడ్పీ శిరీష, జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, నరసింహ, శంకర్ జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు



జన్నారం, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : ఎంపిపిఎస్ ఉపాధ్యాయులు లక్ష్మయ్యకు వీడ్కోలు సభ ఏర్పా టు చేసి ఘనంగా సన్మానించారు. జన్నారం మండ లంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లోతోర్రే గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యా యులు లక్ష్మ య్యకు సోమవారం రోజున పాఠశాల లో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. గత ఏడు సంవత్సరాల నుండి లోతోర్రే గ్రామ విద్యార్థులకుఎంతో మంచి చదువు నేర్పించి విద్యార్థులని జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లిన ఆయనకు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ మండాడి ననేశ్వర్, గ్రామ పంచాయ తీ కార్యదర్శి రమేష్ ఉపాధ్యా యులు స్పందన, కుమార స్వామి, అంగన్వాడి టీచర్ కవిత గ్రామస్తు లు పాల్గొన్నారు


**తెలంగాణ ప్రభుత్వం**

**T.G. లిమిటెడ్ యొక్క దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ**

**టెండర్ నోటీసు నం.12/2025-26 (పేపర్ నోటిఫికేషన్)**

TGSPDCL "(స్పెక్.నం.T.O. 08/25-26 నుండి 13/25-26, 15/25-26,17/25-26 నుండి 19/25-26 వరకు)-హబ్సిగూడ సర్కిల్ మరియు చీఫ్ ఇంజనీర్/మేడ్చల్ జోన్ (జనరల్ కేటగిరీ) కార్యాలయంలో మాన్యువల్ హౌస్ కీపింగ్ మరియు నిర్వహణ సేవలను అందించడం, స్పెక్.నం. T.O.14/25-26 - SC కేటగిరీ మరియు స్పెక్.నం. T.O. 16/25-26 - హబ్సిగూడ సర్కిల్‌లోని వివిధ కార్యాలయాలలో మాన్యువల్ హౌస్ కీపింగ్ మరియు నిర్వహణ సేవలను అందించడం కోసం ST కేటగిరీకి రిజర్వ్ చేయబడింది" కోసం అనుభవజ్ఞులైన వివిధ కాంట్రాక్టర్ల నుండి టెండర్లను ఆహ్వానించాలని భావిస్తోంది. మరిన్ని వివరాల కోసం,దయచేసి www.tgsouthernpower.com ని సందర్శించండి.

Sd/
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, హబ్సిగూడ సర్కిల్

DIPR RO NO.17091-PP/CL/ADVT/1/2025-26 DT: 16-03-2026


# చర్యలు తీసుకోవాలి : డిఆర్ఓ కి వినతిపత్రం




ఖమ్మం అర్బన్ మార్చి 16 (విజన్ ఆంధ్ర) : ఖమ్మం గిరిజన అభివృద్ధి శాఖ హాస్టల్స్ పై డిడి మరియు ఎటి డి ఓ పర్యవేక్షణ కరువేనా ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోగినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి శాఖ ఏ టి డి ఓ సత్యవతి ఇలాంటి హాస్టల్స్ తిరగకుండా ఆఫీసులకే పరిమితమైన పరిస్థితి ఈ జిల్లాలో కనపడుతుంది దీనికి నిదర్శనం ముదిగొండ మండలం వల్లవి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి టాబ్లెట్ వేసుకుని చనిపోవడం జరిగింది అక్కడ వర్కర్ కింద వేరే వర్కర్ పని చేస్తూ కులం పేరుతో వేధిస్తున్న విద్యార్థి మనస్థాపంతో గుర్రై చనిపోయింది పేరెంట్స్ కి విషయం తెలియకుండా కప్పుపుచ్చిన ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఇలా జిల్లాలో ఆశ్రమ పాఠశాల కావచ్చు హాస్టల్స్ లలో జరుగుతున్నాయి ప్రభుత్వం మరోపక్క ప్రజా పాలన అంటూ విద్యార్థుల ప్రాణాలు తీస్తుంది ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు హాస్టల్లో మెనూ ప్రకారం పెట్టకుండా పక్కదారి పట్టిస్తున్నారు అధికారులు పర్యవేక్షణ ఉంటే ఇలాంటి సంఘటనలు జరుగుతాయా అని వారన్నారు విద్యార్థి మృతికి పట్ల విచారణ జరిపించి కారణమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని వారి మీద కేసు నమోదు చేయాలి జిల్లా అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మరోపక్క నగరంలోని పుట్టబోగుల ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్టుకొస్తున్నాయి ఎలాంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న వాటిపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి విద్యార్థి కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలని ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థుల తరఫునుంచి పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంపత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలు లేకుండా బాధితులు పోలీస్ స్టేషన్ కు రావాలి

### ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

### ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ



భూపాలపల్లి జిల్లా 16 మార్చి (విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్.పి. కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 16,(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పై మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పట్టణ అధ్యక్షులు అమెరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అమెరిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సోమవారం మంచిర్యాల పట్టణం లోని తహసీల్దార్ రఫతుల్లా కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. తహసీల్దార్ గా మీ పరిధిలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్టంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదన్నారు. ముఖ్యం గా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్యాప్య, వితంతు, ఒంటరి మహిళ మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యలపరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికి అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడవల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇండ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు ల్లో ప్రజలు దరఖాస్తు లు సమర్పించినప్పటికి వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, ఆ దరఖాస్తు లను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయలు సరైన విదంగా అందడం లేదన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 12 వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు,నాయకులు బోట్ల సత్యనారాయణ, డాక్టర్.ములుకాల కుమార్, గర్మిళ్ల జోన్ ఎస్సి మోర్చా అధ్యక్షులు బింగి సత్యనారాయణ, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి కర్రే లచ్చన్న, మెట్టుపల్లి జయరాం రావు, వైద్య శ్రీధర్, అంకం మనోజ్, నాంపల్లి శ్రీను, రాజేంద్రప్రసాద్ లతో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

### విద్యార్థులతో మాట్లాడి..

### వసతుల కల్పన పై ఆరా..

### అధికారులకు దిశా నిర్దేశం..



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 16: తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. మెనూ ప్రకారం టిఫిన్ లంచ్ పెడుతున్నారా.. విద్యాబోధన ఎలా ఉంది.. వసతులు సౌకర్యాలు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని విద్యార్థులకు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాఫ్ రూము, వాష్రూమ్స్ వంటగది స్టోర్ రూమ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యము పప్పులు ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. సామాగ్రికి సంబంధించిన ఎక్స్పైరీ డేట్ ను తరచు చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో చేపట్టిన మోడ్రన్ కిచెన్ ఆధునికరణ పరులను పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని వసతుల కల్పన.. మెనూ ప్రకారం భోజనం కల్పించే విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని సూచించారు. గురుకులంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ సమస్త తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గురుకులంలో కోతుల బెడద ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గురుకులం అభివృద్ధి.. విద్యా బోధన.. ఇతర అంశాలపై అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక గురుకుల ప్రిన్సిపాల్ సరిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భాద్యత

## మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 16,(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 52 వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, డిప్యుటీ మేయర్ సల్ల రమ్య మహేష్, కార్పొరేటర్ సాయిని స్రవంతి కిషోర్ లతో కలిసి పర్యటించారు. డివిజన్ లోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకంలో ఎక్కడ కూడ ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు త్రాగునిరు, రోడ్లు, డ్రైనేజిలు,వీధి దీపాలు తదితర సౌకర్యాలు వెంటనే కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 60 డివిజన్ లలో స్వచ్ఛత కనపడాలని పేర్కొన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ ను పరిశుభ్రత లో మొదటి స్థానం ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత అని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

### మార్చి 20 సెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





భూపాలపల్లి జిల్లా 16 (విజన్ ఆంధ్ర): సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన మూడు అంచెల కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శించి అదనపు కలెక్టర్ కి సమస్యల పట్ల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదుపరి మార్చి 20 న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నక్క తిరుపతి మరియు జనరల్ సెక్రెటరీ కొత్త కుమారస్వామి కోరారు.గతంలో దశాబ్దాలుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుంది.గతం లో చేసిన సమ్మె కాలానికి సంబంధించిన వేతనాన్ని కూడా తక్షణమే విడుదల చేయాలని ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం పోరాటం చేస్తూ వస్తున్నాము ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో మా సమస్యలను మనసారా విని టీ తాగే సమయంలోపే మీ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని ఆలోపు బేసిక్ పే ఇవ్వాలని హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని కోరారు

## వాణిజ్య కేంద్రాలపై పౌరసరఫరాల శాఖ అధికారుల తనిఖీలు

### - 22 కేసులు నమోదు 29 సిలిండర్ల స్వాధీనం




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 16 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో వాణిజ్య కేంద్రాలపై పౌర సరఫరాల శాఖ, డిప్యూటీ తహశీల్దార్లు, పోలీస్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన టీంలు దాడులు చేసి 22 కేసులు నమోదు చేసి 29 సిలిండర్ల స్వాధీనం చేసుకున్నారు.సోమవారం బాలా నగర్,నవాబ్ పేట మండలాల్లో రెస్టారెంట్ లు,హోటల్ లు వాణిజ్య సంస్థలలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో బాగంగా డొమెస్టిక్ సిలిండర్ లను వాణిజ్య పరంగా వినియోగిస్తున్న వాణిజ్య సంస్థలపై 22 కేసులు నమోదు చేసి 29 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. గృహ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లు కొరత లేదని, సోషల్ మీడియా వాట్సప్ లో ప్రచారం చేస్తున్న వదంతులు నమ్మ వద్దని,గ్యాస్ డీలర్ దగ్గర ఆన్ లైన్,వాట్స్ అప్ ద్వారా బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు

## హక్కుల కోసం పోరాడితే అక్రమ అరెస్ట్‌లా..



సూర్యాపేట మార్చి 16 (విజన్ ఆంధ్ర): అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీ సెంటర్ పై సర్పంచ్‌లకు ఇచ్చిన అధికారాలు రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం పోరాడుతున్న అంగన్వాడీ లపై ప్రభుత్వ నిర్భంధం ఆపాలని, ఇంట్లో ఉన్న అంగన్వాడీ లను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం ప్రభుత్వ విధానం సరైనది కాదని అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లోఅక్రమ అరెస్టును ఖండిస్తూ గురూజీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 18వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పారని,ఇచ్చిన వాగ్దానం గాలిలో కలిసిందా అని అన్నారు.పోరాడే హక్కు అందరికి ఉందని,గృహ నిర్భంధం, అరెస్టులను గత ప్రభుత్వంలో ఖడిశీచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత నిర్భంద పాలన చేస్తున్నాడని అన్నారు.తక్షణమే సర్పంచ్ లకు ఇచ్చిన అధికారాలు రద్దు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ గ్యాస్ బిల్లు ఇవ్వాలని,ఒక్క పూట స్కూల్ కు తక్షణమే జీవో విడుదల చేయాలని,వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అరెస్ట్ అయిన వారిలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెన పల్లి సుజాత, బంగారు పద్మ, శారద,కె జ్యోతి, సావిత్రి,ధార జ్యోతి ఉన్నారు.

## జల సంరక్షణలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ఐడబ్ల్యుఎఫ్ అవార్డు



హైదరాబాద్, మార్చి 16 (విజన్ ఆంధ్ర) : జల సంరక్షణ, మలినజల శుద్ధి నిర్వహణలో వినూత్న సాంకేతికతలను అమలు చేస్తూ ముందంజలో నిలుస్తున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ(కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్-కెఎల్ఈఎఫ్) కు ప్రతిష్ఠాత్మకమైన 'లీడింగ్ వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ మోడల్ అవార్డు' లభించిందని యూనివర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డును ఇండియా వాటర్ ఫౌండేషన్(ఐడబ్ల్యూఎఫ్) ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ గుర్తింపు వాటర్ ట్రాన్స్‌వర్సాలిటీ గ్లోబల్ అవార్డ్స్ అండ్ కాన్‌క్లేవ్ 2026 కార్యక్రమంలో భాగంగా ప్రకటించినట్లు చెప్పారు. న్యూఢిల్లీ లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా చేతుల మీదుగా కేఎల్ఇఎఫ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అవార్డు స్వీకరించారని తెలిపారు.

# దేశ అభివృద్ధికి జన గణన మూలం

## - మూడు రోజులపాటు జనగణన
## -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 16 ( విజన్ ఆంధ్ర ) : దేశ అభివృద్ధికి జన గణన మూలమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జన గణన 2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు(ఛార్జీ అధికారులు) 3 రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జన గణన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమంలో పూర్తి అవగాహన కలిగిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జన గణన 2027 సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్నిడైరెక్టరేట్ ఆఫ్ ప్లానింగ్ శాఖ జనాభా లెక్కల అధికారులుశ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జన గణన,హౌస్ లిస్టింగ్,ఎన్యూమరేషన్ చేయడం శిక్షణ లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మాంగీ లాల్ ,తాండూర్ డి ఆర్ ఓ అనిత ,ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, అన్ని మండలాల తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన
# టీజేఏ నాయకులు



నారాయణపేట, మార్చి 16 (విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్ ను తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీ జే ఏ)జిల్లా నాయకులు భీమ్ సేన్ రావు కులకర్ణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ కు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని టీజేసీ జిల్లా నాయకులు బీమ్ సేన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు

## ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి..



సూర్యాపేట మార్చి 16 (విజన్ ఆంధ్ర): పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందుసోమవారం పిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ 2026" ఘనంగా ముగింపు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 ( విజన్ ఆంధ్ర ): ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ 2026" వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడి విజయవంతంగా ముగిశాయి. ఈ మూడు రోజుల ఉత్సవంలో మొత్తం 56 సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫెస్ట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బోనపల్లి ప్రతీక్ , ఎమ్.డి., ప్రతిమ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ హాజరై విజేతలు మరియు రన్నర్‌అప్‌లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్మన్ డా. ఈ. తిరుమల రావు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు విద్యార్థులు చూపిన ప్రతిభ, సృజనాత్మకత మరియు క్రమశిక్షణను అభినందించారు. ఇలాంటి సాంకేతిక ఉత్సవాలు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా వైస్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ మరియు డా. హర్షిణి ఎర్రబెల్లి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విజేతలు, రన్నర్‌అప్‌లతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తూ , వారి ఉత్సాహం మరియు పాల్గొనడం ఎంతో ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల సేమియా బాధితుల కోసం పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



జన్నారం, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జన్నారం మండలంలో పీసీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం రోజున ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీ ణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో రక్తదా న శిబిరం ఏర్పాటు చేశారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుం డి రక్తం సేకరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో సేవ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ధ్వారా తల సేమియా బాధితులకు స హాయం అందించాడనికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా వుందని భవిష్యత్తులో మ రిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టపూర సర్పం చ్ వాసాల నరేష్, పోనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉ పసర్పంచ్ జలపతి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు ఫజాల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న, రజా క్, బిజెపి నాయకులు గోలి చందు, సందవేణి పవ న్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే ఇంటిపై బీజేపీ నేతల టమాటో,గుడ్లలతో దాడి

### ఉద్రిక్తతల నడుమ బీజేపీ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలింపు....
### దాడి హేయమైన చర్య: అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



బోడుప్పల్, మార్చి 15 (విజన్ ఆంధ్ర): హిందువులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేలు పై నిరసనలు వ్యక్తమయ్యాయి. మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల బీజేపీ, బీజేవైఎం నాయకులు బోడుప్పల్‌లోని ఎమ్మెల్యే నివాసాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆగ్రహంతో కొందరు నాయకులు ఇంటిపై కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బీజేపీ, బీజేవైఎం నాయకులను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సామేలు 24 గంటల్లో హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఆలయాల వద్దకు వచ్చి ఆశీర్వాదాలు తీసుకుని ఓట్లు అడిగిన వ్యక్తి, ఇప్పుడు హిందువులను కించపరిచేలా మాట్లాడటం సబబు కాదని విమర్శించారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.



**దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి హేయమైన చర్య : నత్తి మైసయ్య**

దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై బీజేపీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఖండించారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉంటే ప్రెస్ మీట్ ద్వారా ఖండించాలి లేదా శాంతియుతంగా నిరసన తెలియజేయాలన్నారు. కానీ ఇంటిని ముట్టడించి కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఇంట్లో ఉన్న మహిళలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది పద్ధతి కాదని పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్గొన్న బీజేపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాణ్యమైన వైద్య సేవలందించాలి..



సూర్యాపేట మార్చి 16:(విజన్ ఆంధ్ర): నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన వేద కిడ్నీ స్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పదని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలన్నారు. ఆధునిక వైద్య సదుపాయలతో ప్రారంభమైన ఈ ఆసుపత్రి ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన వైద్యం అందుబాటులో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, వేద హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ గుర్రంసత్యనారాయణరెడ్డి, డాక్టర్ సాయికుమార్ రెడ్డి, డాక్టర్ ప్రవళిక రెడ్డి, డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, డీసీసీ మాజీ కార్యదర్శి అయూబ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నాగేల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో నడుస్తున్నది ప్రజా పాలనా? లేక రెడ్డీల పాలనా?

### బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్




నారాయణపేట ప్రతినిధి మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : నారాయణ పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పీఏ, కాంగ్రెస్ పార్టీ రెడ్డి దొరల ఆగడాలు శృతిమించిపోతున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం నారాయణ పేట పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండలం చీకర్ల గడ్డ తండాకు చెందిన ఎస్టీ గిరిజనులు గత 70 ఏండ్లుగా సర్వే నంబర్ 708లో 5-37 గుంటల భూమిని సాగు చేసుకుంటూ,పట్టా హక్కులు పొంది ఉన్నారని,ప్రస్తుతం రైతుల నుండి బలవంతంగా ఆ భూమిని లాక్కోవడానికి కొండాపూర్ గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి,మరికొంత మంది ఎమ్మెల్యే అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ధన్వాడ మండలంలో ఎమ్మెల్యే అనుచరులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. న్యాయం కోసం బాధిత గిరిజన రైతులు ఎమ్మెల్యే బంగళాకు పోతే వాటాలు అడగడం అత్యంత దుర్మార్గమన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో ప్రజా పాలనా నడుస్తున్నదా? లేక రెడ్డిల పాలన నడుస్తున్నదా? అంటూ ప్రశ్నించారు. గిరిజన రైతుల భూముల జోలికొస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే కార్యాలయం ముందు బాధిత రైతుల కోసం ఆమరణదీక్ష కు సిద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎస్సీ ఎస్టీ కమీషన్,మానవ హక్కుల కమీషన్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్,అజయ్ కుమార్,వెంకటన్న ముదిరాజ్,శివ,బాధిత రైతులు సంజీవ్ నాయక్,బాలు నాయక్,పాండు నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట సిద్దిపేట జిల్లా ప్రతినిధి16 మార్చి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగావచ్చినదరఖాస్తులనుసత్వరంగాపరిష్కరించేందుకుసంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృతజిల్లాకార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకుసూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 217 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా
### సమస్యలు ఆలకించి,బాధితులకు భరోసా ఇవ్వాలి
### సత్వర పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు
### సరికొత్తగా ప్రజావాణి కార్యక్రమం



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 16 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు.. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కరీంనగర్ ఆర్డీఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ రత్న నేషనల్ అవార్డు 2026 అందుకున్న బందెల సురేష్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 ( విజన్ ఆంధ్ర ): ఉత్తమ సేవలు అందించినందుకు గాను సంఘసేవ సోషల్ వర్కర్ గా ఈనెల మార్చి 15వ తేదీన ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్రమణియన్ చేతుల మీదుగా సేవా రత్న నేషనల్ అవార్డును బందెల సురేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు,శ్రీ కవులకు, మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైనారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ జి విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు తాటి కంటి ఐలయ్య, బాదే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మార్చి16(విజన్ ఆంధ్ర): జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (224) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఆర్డీఓ వసంత, డీఏఓ అంబికా సోనీ, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోరంపూడి సత్యనారాయణ ఇక లేరు



ఖమ్మం, మార్చి 16 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్య నారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్య నారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్‌గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ఘనంగా మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 16 (విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాలకొండ వద్ద బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ సీనియర్ నాయకులూ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకలకు దేవరకద్ర మాజీ శాసన సభ్యులు అల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ లు ఆంజనేయులు, రెహమాన్, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



ఆత్మకూర్ (ఎం) మార్చ్ 16(విజన్ ఆంధ్ర): ఆత్మకూరు మండలం పల్లెర్ల మధిర సిద్దాపురం గ్రామంలో ఎంజిఎన్ ఆర్ఇ జిఎస్ నిధులతో మంజూరైన 17 లక్షల విలువగల సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రజా ప్రభుత్వం లో గ్రామాన్ని ఆదర్శ గ్రామశీ గా తీర్చిదిద్దుటకు ప్రజలందరూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కనుకుంట్ల సరయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం నాయకులు వస్తుపుల ఎల్లయ్య లోడి నరేష్ గండు రాములు

## మోరల్ వాల్యూస్‌తో తీసిన షార్ట్ ఫిలిం

### - అందరూ ఆదరించి ఆశీర్వదించండి
### - షార్ట్ ఫిలిం డైరెక్టర్ శివాజీ



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 ( విజన్ ఆంధ్ర ): తల్లిదండ్రులను బాగా చూసుకోవాలనే మోరల్ వాల్యూస్ ని ప్రపంచానికి చెప్పాలని ఉద్దేశంతో నా జీవితం అనే షార్ట్ ఫిలిం నిర్మించామని ప్రతి ఒక్కరు చూసి ఆదరించి ఆశీర్వదించాలని షార్ట్ ఫిలిం డైరెక్టర్ శివాజీ కోరారు. సోమవారం సుబేదారి పరిధిలో ఈ షార్ట్ ఫిలిం నిర్మించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తల్లిదండ్రుల వారి ఆస్తులు తీసుకుని వారిని అనాధాశ్రమంలో చేర్పించి వాళ్ళ కన్నీళ్ళకు కారణం అవుతున్న కొంతమంది కొడుకు కోడళ్ళ కు కనువిప్పు కలిగే విధంగా ఈ షార్ట్ ఫిలిం నిర్మిస్తున్నామని అన్నారు. ఈ షార్ట్ ఫిలిం నిర్మాణంలో నటులు కోటేశ్వరమ్మ, గద్దర్ సాంబన్న, రిత్విక్, సంజీవ్, శిరీష, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వంద శాతం అక్షరాస్యతా పెంచడమే లక్ష్యంగా పనిచేయాలి

**చదవడం,రాయడం నేర్చుకున్న నిరక్షరాస్య మహిళలకు మార్చి 29న పరీక్ష, అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్.**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 16: కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన మహిళలు వయోజనులకు జిల్లాలో ఇదివరకు చదువు నేర్పిన మహిళలకు ఈనెల 29న నిర్వహించే ప్రీ ఫైనల్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ (ఖీూచీూ) కు విధిగా హాజరయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో పరీక్ష నిర్వహణ కోసం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు.

జిల్లావ్యాప్తంగా మార్చి 29న నిర్వహించనున్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా పరీక్షలకు అవసరం ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో 100% అక్షరాస్య తపించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి నిరక్షరాస్తులు విధిగా పరీక్షకు హాజరయ్యేలాచూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారిక విద్యకు దూరమైన 15 సంవత్సరాలు పైబడిన వయోజనులకు చదవడం, రాయడం, లెక్కలు మరియు ప్రాథమిక జీవన నైపుణ్యాలు అందించడమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి, సమాజంలో వారికి ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. జిల్లాలో చదవడం రాయడం నేర్చుకున్న నిరక్షరాస్య మహిళలు, వయోజనులు 25313 మంది ఈ పరీక్షకు హాజరై తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని ఆయన సూచించారు. పరీక్షను జిలా వ్యాప్తంగా సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని సంబంధిత శాఖల అధికారులు, వలంటీర్లు మరియు నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. నిరక్షరాస్యుల పరీక్షలకు అవసరమైన ప్రశ్నపత్రాలను ఈ నెలకి 27వ తేదీని జిల్లాలోని పాఠశాలలకు చేర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలను మండల స్థాయి వాలంటరీ విధిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా వయోజన విద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ రమేష్ కుమార్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, సీఎంఓవెంకటయ్య మండల స్థాయి వయోజన విద్య వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన పెంచాలి

### - జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 16 (విజన్ ఆంధ్ర): రోడ్డు భద్రత,మాదక ద్రవ్యాల నివారణ,రవాణా అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి జానకి అధికారులను ఆదేశించారు. సోమవారం హన్వాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్ (Arrive Alive)µµ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ వినియోగం, అతివేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యమా..?



కల్లూరు, మార్చి 16 (విజన్ ఆంధ్ర ): కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో సంచలన ఘటన చోటుచేసుకుంది. మున్సిపాలిటీకి చెందిన డోజర్ బ్లేడ్‌కు ఉపయోగించే భారీ ఇనుప ఛానల్ అనుమానాస్పద పరిస్థితుల్లో మాయం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి మాత్రమే ఎత్తగలిగేంత బరువైన ఈ ఇనుప ఛానల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలోనే ఇలా పరికరం మాయం కావడం వెనుక ఎవరి అండ ఉంది అనే ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజల పన్నులతో కొనుగోలు చేసిన మున్సిపాలిటీ సామగ్రి ఇలా కార్యాలయం ప్రాంగణం నుంచే కనిపించకుండా పోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ సిబ్బంది రాకపోకలు ఉండే ప్రదేశంలో ఇంత పెద్ద ఇనుప పరికరం మాయం కావడం సాధారణ విషయం కాదని, ఇది యాదృచ్ఛిక ఘటన కాదని కూడా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, కాలువలు శుభ్రపరిచే పనులకు ఉపయోగించే డోజర్ యంత్రానికి ఈ ఇనుప ఛానల్ కీలక భాగమని సిబ్బంది చెబుతున్నారు. ఇటీవల వరకు కార్యాలయం ఆవరణలోనే ఉంచిన ఈ పరికరం అకస్మాత్తుగా కనిపించకపోవడంతో మున్సిపాలిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే ఈ ఘటన ఎప్పుడు జరిగింది? ఎవరు తీసుకెళ్లారు? అనే విషయాలపై ఇప్పటికీ స్పష్టత రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా? ఉంటే అవి పనిచేస్తున్నాయా? అనే అంశాలు కూడా ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే ఈ ఘటనకు సంబంధించిన వివరాలు బయటపడేవని స్థానికులు అంటున్నారు. భద్రతా ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దాహం వేస్తే.. దారివెతుక్కోవాల్సిందే! ఏం జి బి స్ బస్టాండ్‌లో విస్తుపోయే దృశ్యం

### బాటిల్ మూత తీసి దాహం తీర్చుకున్న శునకం



రంగారెడ్డి బ్యూరో, మార్చ్ 16(విజన్ ఆంధ్ర): వేసవి భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. మనుషులకే కాదు, మూగజీవాలకు కూడా చుక్క నీరు దొరకడం గగనమవుతోంది. హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎం జి బి ఎస్ ) ప్రాంగణంలో బుధవారం ఒక అరుదైన, హృదయాన్ని కదిలించే దృశ్యం సామాజిక కార్యకర్త నీల రవీందర్ కెమెరా కంటికి చిక్కింది. ఎసాధారణంగా దాహం వేస్తే ఎవరైనా నీళ్లు పోస్తారేమో అని ఎదురుచూసే మూగజీవాలను చూస్తుంటాం. కానీ, ఇక్కడ కనిపిస్తున్న ఈ శునకం మాత్రం తన దాహాన్ని తీర్చుకోవడానికి అపర మేధావిలా ఆలోచించింది. ఎండ వేడికి తట్టుకోలేక అల్లాడిపోతున్న ఆ జీవి, పక్కనే పడి ఉన్న ఒక ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌ను గమనించింది. అది కేవలం బాటిల్‌ను చూసి వదిలేయకుండా, తన నోటితో ఆ బాటిల్ మూతను చాకచక్యంగా తెరిచి, అందులోని నీటిని తాగుతూ తన గొంతు తడుపుకుంది. ఎతెలివితేటలకు నిలువుటద్దం: బస్టాండ్‌లో వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నా, ఎవరూ నీళ్లు పోయకపోవడంతో ఆ శునకం స్వయంగా ఈ సాహసం చేసింది. బాటిల్ మూతను పళ్లతో పట్టుకుని తిప్పుతూ అది నీటిని ఆస్వాదిస్తున్న తీరు చూసి అక్కడి ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. ఈ అరుదైన దృశ్యాన్ని గమనించిన సామాజిక కార్యకర్త నీల రవీందర్ వెంటనే తన కెమెరాలో బంధించారు. "నోరు లేని జీవి అయినా, దాహం వేస్తే ఎంతటి తెలివితేటలు ప్రదర్శించిందో చూడండి" అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమానవత్వం చాటుకుందాం..: ఈ దృశ్యం కేవలం ఆశ్చర్యానికే కాదు, ఆలోచనకు కూడా తావిస్తోంది. ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో వీధుల్లో తిరిగే కుక్కలు, పక్షులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులకు ఇది ఒక నిలువుటద్దం. మన ఇంటి ముందు లేదా బహిరంగ ప్రదేశాల్లో చిన్న పాత్రల్లో నీటిని ఉంచితే, ఇలాంటి మూగజీవాల దాహం తీర్చిన వారమవుతామని నీల రవీందర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశించారు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 16: సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి ఆయన హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్మాట్లాడుతూ. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 44 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్లోఉన్నదరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జన గణనలో ఛార్జ్ అధికారులది ప్రత్యేక పాత్ర

### - జన గణన ఏడి రాజు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 16 (విజన్ ఆంధ్ర): జనాభా గణనలో ఛార్జ్ అధికారులదే కీలక పాత్ర అని జన గణన ఏడి రాజు అన్నారు. సోమవారం జన గణన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ జనాభా గణన డైరెక్టరేట్ కార్యాలయం ఏ.డి. రాజు మాట్లాడుతూ జనాభా గణనలో చార్జ్ ఆఫీసర్లది ప్రత్యేక పాత్ర అని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల నియామకం, సూపర్వైజర్ల నియామకం, అలాగే హౌస్ లిస్టింగ్ బ్లాకుల నిర్మాణం వంటి బాధ్యతలను వారు పర్యవేక్షించాల్సి ఉంటుందని వివరించారు. ఇందుకు సంబంధించి సి.ఎం.ఎం.ఎస్ (జవీమీ) వెబ్‌సైట్‌లో సమాచారాన్ని ఏ విధంగా అల్లకేట్ చేయాలో టెక్నికల్ మరియు సాంకేతిక అంశాలను వివరించారు. అలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం గురించి కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, ఆర్డిఓ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అన్ని మండలాల నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు , ఇతర అధికారులు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుంగ్ ఫు లో సత్తా చాటిన మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు

**న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు**

**రతన్ టాటా నేషనల్ లెవెల్ కుంపు పోటీల్లో ఉత్తమ ప్రతిభ**



రంగారెడ్డి బ్యూరో, మార్చ్ 16(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కుంగ్ ఫు పోటీలలో షాద్ నగర్ లోని మ్యాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న రాహుల్, విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా రాహుల్ ఫైట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ నీ కైవసం చేసుకోవడం తన విన్యాసులతో అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా విశ్వదీప్ సాగర్ తదితర విద్యార్థులు తమ విన్యాసాలను ప్రదర్శించి మెడల్స్ సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కనబరిచిన ప్రతిభ పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై అవగాహన



జన్నారం, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల విద్యార్థులకు అగ్నిమాపక అధికారులు ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. జన్నారం మండలకేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం రోజున విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన, భద్రత కల్పించేందుకు అగ్నిమాపక శాఖ వారో త్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలని వారణ, భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయ పడకుండా ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెల్లాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఎలా ఉపయో గించాలి, అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ గా వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వీక్షిం చి భద్రతపై ముఖ్యమైన విషయాలను నేర్చుకున్నా రు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపా ధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా 92వ కాన్సిరం జయంతి వేడుకలు



ములుగు మార్చి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాన్సిరాం 92వ జయంతి వేడుకలు జరిగాయి.

ధర్మ సమాజ్ పార్టీ మూడవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీములుగు పట్టణ అధ్యక్షులు కరుణాకర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .

ధర్మ సమాజ్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ.. . ఈ రాష్ట్రలో పేద ప్రజల తరుపున పోరాటం చేస్తున్న పార్టీ ఏదైనా ఉన్నది ఒక ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే నాగర్ కర్నూల్ బీసీ చాకలి కులస్తుల మీద అగ్రకుల రెడ్లు దాడి చేస్తే వారికోసం పోరాటం చేసిన ఖమ్మం భూదాన బాధితుల ఇండ్లను అధికార పార్టీ కూల్చి వేస్తే వారికోసం విశారదన్ మహారాజ్ పోరాటం చేశారన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి...

**- రేషన్ డీలర్ షిప్ ఇవ్వండి..**

**- జిల్లా అధ్యక్షుడు బావునే నగేష్..**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడంతోపాటు తమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భావునే నగేష్ కోరారు. ఈ మేరకు ప్రజా ఫిర్యాదుల విభాగంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక హక్కులు చట్టాలు కల్పిస్తున్న ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదన్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు సైతం రేషన్ డీలర్ షిప్ ఇవ్వాలని వారికి అంథోదయ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వ స్థలంలో దివ్యాంగులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా దివ్యాంగులకు సంబంధించి అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేయాలని గతంలో ఇచ్చిన హామీ ని ఇప్పటివరకు పూర్తి చేయలేదని తెలిపారు డి ఎల్ సి మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ వేసి సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా దివ్యాంగులకు పెన్షన్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు భాగంగా 6 వేలకు పెంచి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్ 17 లో ఒక్క 10084 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఇందులో మూడు ఎకరాలు దివ్యాంగులకు ఇవ్వాలని కోరారు ఇందులో సంఘం సభ్యులు ఉగ్గే నన్నయ్య సయ్యద్ హంజ ,శంకర్, సిడికే సంతోష్, మోహన్, మేరాజ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి 'టౌన్ హాల్', 'మార్కెట్ కాంప్లెక్స్'

## వచ్చే నెలలోగా ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదేశం



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకొని నిరుపయోగంగా ఉన్న నూతన టౌన్ హాల్, నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాటిని వెంటనే వినియోగంలోకి తెచ్చే దిశగా సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన టౌన్ హాల్ లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై సంబంధిత పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్లో పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్ సామాగ్రి సమకూర్చడం, సౌండ్ ప్రూఫ్ చేయించడం వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే నెల రోజుల లోపు వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో టౌన్ హాల్ నిర్మాణం కోసం రూ. 3.75 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో పూర్తయిన పనులు మినహా మిగతా నిధులతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయాన్ని కూడా ఏప్రిల్ ఒకటో తేదీ లోపు వినియోగంలోకి తెచ్చేదిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆదిశగా వెంటనే దుకాణాలను వ్యాపారులకు కేటాయించేందుకు లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలన్నారు. దుకాణాలను పొందేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటనలు ఇచ్చి తెలియజేయాలన్నారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తరలింపు కోసం నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని సూచించారు. వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అమ్మ బాబా ఫౌండేషన్ ద్వారా పేదలకు చీరలు పంపిణీ



ములుగు మార్చి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ బాబా ఖాన్ ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది , రంజాన్ పండుగల సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసి ఫౌండేషన్ ద్వారా శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ మాట్లాడుతూ బాబా ఖాన్ ఫౌండేషన్ ద్వారా హిందువులు, ముస్లింలు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఉగాది, రంజాన్ పండుగలకు బట్టలు పంపిణీ చేయడం శుభపరిణామంఅని రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజాసేవలో ముందుండాలని ఫౌండేషన్ చైర్మన్ బాబా ఖాన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు, చింతనిప్పుల బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, బొచ్చు సమ్మయ్య, వెంకట్ రెడ్డి, వేల్పూరి భరత్ కుమార్, జక్కుల రేవంత్, కాంగ్రెస్ యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.


# విజయవంతంగా ముగిసిన "నిహాన్ కప్ - 2026" కరాటే పోటీలు





హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ.విశ్వనాథ్): నిహాన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో మార్చి14,15 న నగరంలోని సరూర్ నగర్ ఇన్డోర్ స్టేడియం ఎల్.బి. నగర్ హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అఖిల భారత ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ "నిహాన్ కప్ - 2026" పోటీలు విజయవంతంగా ముగిసాయి. 11 రాష్ట్రాల నుంచి1600 మందికి పైగా కరాటే ఆటగాళ్లు ఈ నిహాన్ కప్ ఛాంపియన్షిప్ లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, సి ఎస్ కె ఐ ఇండియా చీఫ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇ. శ్రీనివాస్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ కొరకు నేర్చుకునే ఈ కరాటే ఆటగాళ్లకు రెండు రోజులు అన్ని సౌకర్యాలను తాము పూర్తిగా అందించామని తెలిపారు. అన్ని సీనియర్ అలాగే జూనియర్ కరాటే కేటగిరి చంపియన్షిప్ పోటీలలో 276 మెడల్స్ గెలుచుకొని తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని, రెండో స్థానంలో తమిళనాడు అలాగే ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా సెల్ఫ్ డిఫెన్స్ కోసం ఉపయోగపడే ఈ కరాటే ని అన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి తమకు సహకారం అందిస్తే రాష్ట్రస్థాయి అలాగే జాతీయస్థాయి కరాటే ఆటగాళ్లను తయారు చేసి దేశానికి అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ఫిజికల్ ఫిట్నెస్ , ఆటలపై దృష్టి సాధించి యువతను ఆదిశగా ప్రోత్సహిస్తే వారు ఇతర చెడు అలవాట్లకు ఆకర్శితులు అవకుండా అన్ని రంగాల్లో తప్పక రాణించి దేశానికి గొప్ప పేరు సాధించి పెడతారని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ కె ఓ ఐ, ఇండియా చీఫ్ వి. రవీందర్ కుమార్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ నేతృత్వంలో జరిగిన ఈ రెండు రోజుల కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమాలు విజయవంతంగా ఆనందోత్సాహాల మధ్య ముగిసాయి.

# ప్రజావాణి పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు



ములుగు మార్చి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారంకలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం లో మొత్తం 46 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 13, ఇందిరమ్మ ఇండ్లు 04, పెన్షన్ 06, ఉద్యోగల కల్పన 06, ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ న్యాయం అందించాలి

## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

## పోలీస్ ప్రజావాణి' కి 7 అర్జీలు



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలోని పలు బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వారికి త్వరితగతిన న్యాయం చేయడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'పోలీస్ ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి బాధితుల దగ్గరకు ఎస్పీ స్వయంగా వెళ్లి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు మరియు సైబర్ నేరాలకు సంబంధించి మొత్తం 7కి పైగా అర్జీలు అందాయి. ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తక్షణమే పంపాలని ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరపాలని, బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. ఆర్థిక మోసాలకు గురైన వారు వెంటనే '1930' నంబర్‌కు కాల్ చేయాలని, ప్రజావాణిలో అందిన సైబర్ ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పాత అర్జీలను వారం రోజుల్లోపు పరిష్కరించి, తీసుకున్న చర్యలపై బాధితులకు సమాచారం అందించాలని అధికారులకు కరాఖండీగా చెప్పారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాని వారు నేరుగా ప్రజావాణిలో నన్ను కలవవచ్చు. చట్టవ్యతిరేక పనులు చేసే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. మహిళల భద్రతకు, ఆస్తి తగాదాల పరిష్కారానికి మేము నిరంతరం కృషి చేస్తాం" అని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గణనపై సంపూర్ణ అవగాహన అవసరం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర): జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా మొదట ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకుగాను గణనపై సంపూర్ణ అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఉండే జనాభా ఆధారంగా బ్లాక్ లుగా విభజించుకొని గణన చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇండ్ల గణన పూర్తయితే 2027 ఫిబ్రవరిలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలను అడిగి వివరాలను నమోదు చేస్తారన్నారు. ప్రస్తుతం చేపట్టే గణన ఆధారంగానే భవిష్యత్తులో వివిధ వర్గాలకు ఆయా సందర్భాల్లో రిజర్వేషన్లు నిర్ణయించడం జరుగుతుంది కాబట్టి గణనను పక్కాగా చేపట్టాల్సి ఉందన్నారు. జిల్లాలో సుమారు 1100 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు అవసరమవుతారని, ఉపాధ్యాయులకు ఈ విధులు అప్పగించాలన్నారు. ఈ జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో చేయాల్సి ఉన్నందున 2026-2027 సెన్సస్ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే ట్రైనర్స్ ను అడిగి వెంటనే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు




ములుగు మార్చి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశమును జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరై మాట్లాడుతూ మన జిల్లాలో నూత నంగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఉన్న మండల, గ్రామ, వార్డు బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం పరుస్తూ జిల్లాలోని బాలలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. జిల్లాలోని బాలల రక్షణ పై అవగాహన కల్పించడం, ఆరు సంవత్సరాల పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడడం, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం, బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామ సభల్లో బాలల గురించి చర్చించేలా చూడటం, బాల్యవివాహాల వల్ల, పిల్లలను పనిలోకి పంపించడం వల్ల ఎదురయ్యే అనర్ధాలను గుర్తించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలను బాలల స్నేహపూర్వక గ్రామంగా, బాలల ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు కృషి దిశగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ........

ఇప్పటివరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.

# రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 16,(విజన్ ఆంధ్రా); రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడ తాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శివశంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను, బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర): రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరాలను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు. స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ, ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాలన్నారు. అన్ని విక్రయాలు ఈ - పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు . అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయాధికారి ప్రతాప్, వైద్య, తదితరులు పాల్గొన్నారు.

# బర్ధిపూర్ గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



బర్ధిపూర్, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా డిచ్ పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు మనంగా సన్మానించడం జరిగింది. అదే విధంగా మహిళా వార్డు సభ్యులకు వైద్య బృందానికి, పాఠశాల ఉపాధ్యాయులకు, మహిళా సంఘ సభ్యులకు మనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్ మాట్లాడుతూ, మహిళాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వథకాలు కల్పించిందని, వాటిని మహిళలు సద్వినియోగించుకోవాలని, మహిళా అభివృద్ధికొరకు పాటుపడాలని ఆయన అన్నారు. మహిళలను అత్యున్నత స్థాయికి ఎదగడానికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి కొరకు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామ వరిశుభ్రత, ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉ పాధ్యాయురాలు, మహిళా సంఘాల సభ్యులు, సెక్రటరీ వసంతరావు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బర్ధిపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ

## డివైఎస్ఓ క్రిష్ణయ్య

గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణలోని క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశాల ఎంపిక కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వివిధ ఈవెంట్స్ లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డివైఎస్ఓ క్రిష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల ఇండోర్ స్టేడియంలో 17-3-2026 నుంచి 26-3-2026 వరకు పది రోజులపాటు ఉదయం 6.30 నుండి 8.00 వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం కదిలిన కాషాయ దండు

- కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమైన అంజన్న ఆశీర్వాద యాత్ర
- బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేసిన బీజేపీ నుండి ఎన్నికైన కౌన్సిలర్స్,ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు





కరీంనగర్,(విజన్ ఆంధ్ర), మార్చి 14: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం భారీ ఎత్తున కాషాయ సైనికులు తరలివచ్చారు.కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమైన "అంజన్న ఆశీర్వాద యాత్ర" లో బండి సంజయ్ తో కలిసి బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, భక్తి పాటలతో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అంజన్న ఆశీర్వాద యాత్ర మార్మోగింది. కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కైవసం చేసుకుంటే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి పాదయాత్రతో వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు.ఈ మేరకు శనివారం రోజున అంజన్న ఆశీర్వాద యాత్రను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులారా కష్టపడి చదివారు ఇష్టపడి రాయండి, టెన్షన్ కు గురికావొద్దు మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనే వారంతా క్రమశిక్షణ పాటించాలని టెన్త్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నడుద్దామన్నారు. టెన్త్ పరీక్ష పూర్తయ్యేవరకు సెల్ఫీల కోసం ప్రయత్నించకండని సూచించారు.పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు వస్తానని గతంలోనే మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు మొదలు కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ లతో కలిసి "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను ప్రారంభిస్తున్ననని అన్నారు. నేను నిత్యం కొలిచే మహాశక్తి అమ్మవారి ఆలయం నుండే ఈ ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించడం సంతోషంగా ఉందని, సమాజానికి మంచి చేయాలని, మమ్ముల్ని గెలిపించిన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలని కోరుతూ అంజన్న ఆలయం వద్దకు పాదయాత్రగా వెళుతున్నమన్నారు. మోదీ స్ఫూర్తి నితిన్ నబిన్ ఆశీర్వాదం రామచంద్రరావు నాయకత్వంలో మేమంతా పాదయాత్రగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు.కొండగట్టు అభివృద్ధికి నిధులిచ్చింది ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వమేనని, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటంవల్లే నిధులు తెచ్చుకోగలిగమన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే టీటీడీ తరహాలో కొండగట్టును అద్భుతంగా అభివృద్ధి చేస్తామని అన్నారుభక్తుల కోసం భారీ అన్నదాన భవనం నిర్మించి వేలాది మంది భక్తులకు సరిపడే కాటేజీలు, గెస్ట్ హౌస్లు నిర్మిస్తామని హనుమాన్ దీక్ష, విరమణ సమయంలో వేలాది మంది భక్తులకు సరిపడా అతిపెద్ద దీక్షా విరమణ మండపం నిర్మిస్తామన్నారు.కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను టెంపుల్ కారిడార్ గా చేసేందుకు ప్రయత్నించానని, ప్రతిపాదనలు పంపాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వేడుకున్నా కనీసం ప్రతిపాదనలు పంపలేదని, ప్రతిపాదనలు పంపి ఉంటే ప్రసాదం స్కీం కింద పెద్ద ఎత్తున నిధులు తెచ్చేవాడినని అన్నారు. ఇప్పుడు ఆ స్కీం గడువు ముగిసిపోయిందని అయినా ప్రతిపాదనలు పంపలేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ హిందువులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు దారుణం అన్నారు. ముస్లిం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల బాటలోనే వాళ్లు నడుస్తున్నారన్నారు.రెడ్డి, రావు ఎవరైనా సరే మా కాళ్ల కింద పడి ఉండాల్సిందేనని ఒవైసీ కించపర్చినా పట్టించుకోరని,15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతానని మాట్లాడినా నోరు మెదపని మూర్ఖులు కాంగ్రెస్ వాళ్లని, గాంధీభవన్ వేదికగా బ్రాహ్మణోత్తములు ఆశీర్వచనం ఇస్తే... మందుల సామేల్ పచ్చి బూతులు మాట్లాడితే కాంగ్రెస్ నేతలు చప్పట్లు కొట్టడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను హిందూ సమాజమంతా గుర్తించాలని,దేవాలయాలను కూలుస్తున్నా, హిందూ సమాజాన్ని బూతులు తిడుతున్నా ఇంకెన్నాళ్లు సహిద్దామన్నారు.అసలు మందుల సామేల్ ఎస్సీనా? క్రిస్టియనా? సమాధానం చెప్పాలన్నారు. నిజమైన క్రిస్టియన్ కూడా పరులను దూషించదని,నీకు జన్మనిచ్చిన దేవుడిని మోసం చేసి ఇంకో మతంలోకి పోయిన ద్రోహి మందుల సామేల్ అని అన్నారు. మందుల సామేల్ కు శిక్ష తప్పదని, ఆయనపై క్రిమినల్ కేసు పెట్టాలన్నారు. ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయడంతోపాటు మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా చర్యలు తీసుకోని,కాంగ్రెస్ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నన్నారు.మందుల సామేల్ మళ్లీ తుంగుతుర్తిలో ఎట్లా గెలుస్తాడో చూద్దామన్నారు. హిందువులను కించపర్చిన బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు జీహెచ్ఎంసీలో ఎట్లా బుద్ధి చెప్పామో తెలుసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ కూడా రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారు కరీంనగర్ నుండి రేకుర్తి మీదుగా కొత్తపల్లి, గంగాధర కుబండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర చేరుకోగా దారి పొడవునా పూల మాలలు, మంగళహారతులు, వీర తిలకంతో బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు మహిళలు, కాషాయ సైన్యం.దారి పొడవునా ఇరువైపులా బండి సంజయ్ కు స్వాగతం పలుకుతూ వేలాదిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎండను లెక్క చేయకుండా బండి సంజయ్ తో కలిసి కాషాయ సైన్యం అడుగులు వేసింది.పాదయాత్రలో స్వచ్ఛంద సంస్థలు, బీజేపీ శ్రేణులు అడుగడుగునా మంచినీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచారు. భక్తి పారవశ్యంతో జై హనుమాన్...జై శ్రీరాం అంటూ ముందుకు సాగారు.ఆద్యంతం ఆధ్యాత్మిక యాత్రను తలపిస్తూ కాషాయ జెండాలతో అంజన్న ఆశీర్వాద యాత్ర రెపరెపలాడాయి. రామడుగు మండలంలో జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో అడుగుల వేగాన్ని బండి సంజయ్ తగ్గించారు. రామడుగు మండలం కోన్ రావుపేట సమీపంలో పెద్ద ఎత్తున నడుస్తున్న కార్యకర్తల జోష్ ద్రుశ్యాలను చిత్రీకరించేందుకు డ్రోన్ ను కార్యకర్తలుఎగరవేయగాఅక్కడే చెట్టుపైనున్న తేనెతుట్టెను తాకిన డ్రోన్ తాకగానేతేనెటీగలు బయటకు రావడంతో కాసేపు గందరగోళం ఏర్పడింది.కొందరు కార్యకర్తలపై తేనెటీగల దాడి చేయడం తో మంత్రి బండి సంజయ్
అప్రమత్తమయ్యారు.గాయపడ్డ కార్యకర్తలకు డాక్టర్ల చికిత్సఅందించారు.కొద్ది దూరం వెళ్లి చెట్టు కింద బండి సంజయ్ సేదదీరగా మంత్రికి వైద్యులు రొటీన్ చెకప్ చేశారు. కొద్ది నిమిషాల అనంతరం మళ్లీ పాదయాత్ర ప్రారంబించి గంగాధర మండల కేంద్రానికి చేరుకోన్నారు.అక్కడే మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి పాదయాత్ర ను చేపట్టారు. సాయంత్రం 6.30 గంటల వరకు కొండగట్టుకు చేరుకోవాలనే దీక్షతో మండటెండలోనే పాదయాత్ర కొనసాగించారు.అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో ఎక్కడా ట్రాఫిక్ కు ఇబ్బందుల్లేకుండా పోలీసులకు సహకరించాలని మంత్రి బండి సంజయ్ కోరారు. ఎక్కడైనా ట్రాఫిక్ జాం అయితే విశాలమైన స్థలంలో పాదయాత్రను కాసేపు నిలిపి ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని పోలీసులను బండి సంజయ్ కోరారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ హరిత

కాగజ్ నగర్ /ఆసిఫాబాద్(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్య మంత్రి ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం నుండి వచ్చే పత్రికలలోని కథనాలు, ప్రతిరోజు దిన పత్రికలలో వచ్చే కథనాలపై రిజైండర్లకు సమాధానాలు అదే రోజు డిపిఆర్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన భోర్కుటే భీం రావు తనకు ఎలాంటి ఆధారం లేనందున ఫించను మంజూరి గురించి దరఖాస్తు చేసుకున్నారు. కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామ సర్పంచ్ జాదవ్ రాజేందర్ తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించుట గురించి. రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన టేకం బుజంగ్ రావు తనకు గత పట్టా భూమికి తెలంగాణ పాస్ బుక్



జారీ చేయుట గురించి దరఖాస్తు. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి గ్రామానికి చెందిన బొద్దున కోటేష్ తమ గ్రామంలో గల మీసేవ కేంద్రాన్ని రద్దు చేయుట గురించి అర్జి చేయునైనది. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన ఎల్కరి సవిత తనకు ఒంటరి మహిళ ఫింఛను మంజూరు గురించి దరఖాస్తు. దహేగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన తనకు నారాయణ తమ గ్రామ సర్పంచ్ గారి భార్య తనను బెదిరిస్తున్నందున అతని పై చర్యలు తీసుకొనుట గురించి. కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన మొదంపురి నాగేష్ తనకు దివ్యాంగుల పింఛను మంజూరి గురించి అర్జి చేసుకున్నారు. కార్యక్రమంలో అర్జిదారులు సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది చెంతనే ఉన్నా తీరని సాగు, తాగు నీటి కష్టాలు..!


## చిన్నంబావి-అలంపూర్ వారధికి మోక్షం దక్కేనా..?
## వెల్టూర్-గొందిమల్ల బ్యారేజిపై సాధన సమితి గళం
## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపైనే ఈ ప్రాంత ప్రజల ఆశలు



చిన్నంబావి,మార్చి 16 :(విజన్ఆంధ్ర): కృష్ణానది తీరానికి దగ్గరలో ఉన్న పలు గ్రామాలలో తప్పని సాగు,తాగునీటి వెతలు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సుమారు ఐదు దశాబ్దలుగా వాట నీటికీ సైతం నోచుకోని దక్షిణ తెలంగాణ ప్రజలది కృష్ణానది భారీ వరదలతో సముద్రంలో వృధాగా కలిసిపోతున్న నీటిని ఒడిసి పట్టి, సాగు, తాగునీరుతో పాటు రోడ్ రవాణా సౌకర్యం కల్పించే 'జోగులాంబ బ్యారేజ్ కం రోడ్డు బ్రిడ్జి' నిర్మాణంపై ఇరు రాష్ట్రాల మధ్య నీలినీడలు ముసురుకున్నాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వెల్టూర్, గద్వాల్ జిల్లా అలంపూర్ మండలంలోని గొందిమల్ల గ్రామాలను కలుపుతూ.. ప్రతిపాదించిన, ఈ ప్రాజెక్టుకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని జోగులాంబ బ్యారేజ్ సాధన సమితి డిమాండ్ చేస్తోంది.

దశాబ్దాల కల అయినా బ్యారేజ్ నిర్మాణం పై కేఆర్ఎంబీ అడ్డంకులు 2020లోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు 2500 కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం 2021లో తెచ్చిన గెజిట్ నోటిఫికేషన్ వల్ల ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోందని సాధన సమితి ప్రతినిధి పెరుమాళ్ళ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక బ్రిడ్జి మాత్రమే కాదు, ఈ ప్రాంత రైతుల జీవనాడి అని ఆయన పేర్కొన్నారు.

120 కిలోమీటర్ల దూరం.. 60 కిలోమీటర్లకు..!





బ్యారేజ్ నిర్మాణం కోసం జలదీక్ష చేస్తున్న సాధన సమితి నాయకులు

ప్రస్తుతం కొల్లాపూర్ ప్రాంత ప్రజలు అలంపూర్ లేదా కర్నూలు వైపు వెళ్లాలంటే పెబ్బేరు మీదుగా దాదాపు 120 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. చిన్నంబాయి మండలంలో సమీపంగా వెళ్తున్న కృష్ణానదిపై ఒకవేళ ఈ వారధి నిర్మించడం ద్వారా బ్రిడ్జి కం బ్యారేజ్ పూర్తయితే, ఆ దూరం కేవలం 60 కిలోమీటర్లకు తగ్గుతుంది. చిన్నంబావి మండలానికి సంబంధించిన ప్రజలకు మాత్రం, వైద్యం, విద్య, వ్యాపారం, ఎయిర్పోర్ట్ నిమిత్తం కర్నూలు పట్టణానికి చేరుకోవాలంటే అత్యవసర వైద్య సేవలు సౌకర్యాల కోసం కర్నూల్,అలంపూర్ వెళ్లే వారికి 35 కిలోమీటర్లు మాత్రమే అవుతుంది. మండల ప్రజలకు ఇది ఒక వరంగా మారుతుంది.

భూగర్భ జలాల పెరుగుదల – సస్యశ్యామలం

బ్యారేజ్ నిర్మాణం వల్ల వెల్టూర్, చిన్నంబావి పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం భారీగా పెరుగుతుంది. తద్వారా వేల ఎకరాల బీడు భూములకు సాగునీరు అందుతుందని, వలసలు పోతున్న కూలీలకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందని సాధన సమితి వివరించింది.

రాజకీయ చిక్కుముడి వీడేనా ..?

"ప్రాజెక్టు మంజూరై, పనులు ప్రారంభమయ్యే దశలో రాజకీయ కారణాలతో ఆపేయడం దుర్మార్గం. ప్రభుత్వాలు పంతాలకు పోకుండా రైతుల ప్రయోజనాలను చూడాలి" అని ఈ విషయం పై స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం స్పందించాలని సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక కేటాయింపులు చేయాలని, అప్పుడే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు.

# గర్భాధారణ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏఎన్ఎం లకు ఒకరోజు శిక్షణ


ములుగు మార్చి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో "అధిక -ప్రమాద గర్భధారణ నిర్వహణ , నియమాల"పై ,జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలు అందరికీ ఒకరోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అధిక ప్రమాద గర్భధారణ మహిళలను గుర్తించి , ఉప కేంద్రాలాలో ఏ .యన్.సి క్లినిక్లలో, విలేజ్ న్యూట్రిషన్ డే లలో తీసుకోవలసిన జాగ్రత్తలైనా పోషకాహార ప్రాముఖ్యతను, శరీర శ్రమ, రెగ్యులర్గా డాక్టర్ సలహాలతో మందులను తీసుకోవడం, సాధారణ కాన్పుల వలన కలిగే లాభాలను ,సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను ఆరోగ్య కార్యకర్తలు వివరించాలని కోరారు. ఇటీవల జరుగుతున్న 99 రోజుల స్పెషలిస్ట్ క్యాంపులలో ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు ఈ క్యాంపులకు గ్రామంలోని గర్భిణీ స్త్రీలను, శిశువులను , వృద్ధులను ఎక్కువ సంఖ్యలో క్యాంపులకు వచ్చేటట్లు అవగాహన కల్పించి, వారికి ఆరోగ్య సమస్యలపై వివరించి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు . అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన డాక్టర్. సంతోషిని ,విద్యాసాగర్లు ఆరోగ్య కార్యకర్తలకు "ప్రమాదం సూచికలు గల గర్భిణీ స్త్రీల గుర్తించడం వారికి మెరుగైన సేవలు ఏ విధంగా అందించి మాతృ ,శిశు మరణాలను ఏ విధంగా తగ్గించాలననే విషయాలపై క్షుణ్ణంగా శిక్షణను ఇచ్చారు. జిల్లా తల్లి ఆరోగ్యం పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేటట్లు చూడాలని, అధిక ప్రమాద గర్భధారణ మహిళలపై సేవలలో ప్రత్యేక కార్యాచరణతో సేవలందించాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు .





జిల్లా శిశు ఆరోగ్యము, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ నాగ అనేష్ మాట్లాడుతూ .గర్భాధారణ క్యాన్సర్ నివారణకు హెచ్పివి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామాలలోనీ పాఠశాలలో కేజీవిపి స్కూల్స్, ఆశ్రమ స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూళ్లలోని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించాలని, ముందస్తుగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాఠశాలలను సందర్శించి అక్కడి పిల్లలకు హెచ్పీవీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించాలని అప్పుడే బాలికలు వ్యాక్సిన్ తీసుకోవడానికి ముందుకు వస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి సంపత్, డి పి హెచ్ యన్ శకుంతల ,ఎస్ ఓ స్వరూప తదితర వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం : జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 16,(విజన్ ఆంధ్రా); దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు.భారత జనాభా గణన – 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సీపీఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన ఫార్మేట్లో ఉన్న ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలి

కాగజ్ నగర్/ఆసిఫాబాద్(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే ఇళ్ల గణన కార్యక్రమాన్ని పగడ్బందిగా నిర్వహించేలా జనాభా గణన ఫార్మేట్ లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న జిల్లా అధికారులు, రాజస్వ మండలాధికారులు, అదనపు అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏం డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి, లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఇళ్ళ గణనలో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జనాభా గణన ఫార్మేట్ లో వున్నా, ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని, ఏన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు,లేవనెత్తే అంశాలపై వారికి నివృతి చేయవలసిన



బాధ్యత మీ పై ఉందన్నారు. జనాభా గణన ఫార్మేట్ ను జిటలైజేషన్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డిపిఓ బిక్షపతి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్‌లో 'దిద్దు'బాటు.. రిజిస్ట్రేషన్లకు సప'రేటు'

## మార్చి 17న జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి (ఇంచార్జి)



గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి (ఇంచార్జి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 17వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐడిఓసి కాంప్లెక్స్, ఎఫ్-30/1 వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 200 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు.జాబ్ మేళాలో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ విద్యార్హతలు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, పుస్తకం ఆగ్రోటెక్ లిమిటెడ్, పి.ఎం.కె.కె. గద్వాల్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్బీఐ గద్వాల్ వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ మేనేజర్ పోస్టులకు హైదరాబాద్‌లో సుమారు 50 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకొని జాబ్ మేళాలో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 8374347445 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.


## టీజీ డీసెట్-2026 కోసం దరఖాస్తులు ప్రారంభం డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ హై

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 16, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను అనుసరిస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ ఆదిలాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ హై కింది అంశాలను సూచిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది .తెలంగాణ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2026 కు హాజరు కావాలనుకునే అభ్యర్థులందరికీ తెలియజేయునది ఏమనగా: నోటిఫికేషన్ 27.02.2026న జారీ చేయబడింది మరియు 28.02.2026న వార్తాపత్రికలలో ప్రచురించబడింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్‌లు / ప్రైవేట్ అన్-ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో (డి.ఎల్.ఎడ్) (మైనారిటీ మరియు నాన్-మైనారిటీతో సహా) 2026-2028 విద్యా బ్యాచ్‌లో రెండేళ్ల కోర్సులో ప్రవేశం కోసం టీజీ డీసెట్-2026 ద్వారా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (ఆన్‌లైన్ మోడ్) ద్వారా డి.ఎల్.ఎడ్ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) మరియు డి.పి.ఎస్.ఇ (డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్) దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. టీజీ డీసెట్ -2026 దరఖాస్తు ఫీజు చెల్లింపు మరియు దరఖాస్తుల సమర్పణ 15.03.2026 ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమవుతుంది.

దరఖాస్తు ఫీజు చెల్లింపు మరియు దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 15.04.2026 రాత్రి 11.30 గంటలకు ముగుస్తుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష 21.05.2026 మరియు 22.05.2026 తేదీలలో నిర్వహించబడుతుంది. దరఖాస్తు ఫీజు ఇతర అభ్యర్థులకు రూ. 500/- (ఐదు వందల రూపాయలు మాత్రమే) మరియు ఎస్సీ/ ఎస్టీ / ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థులకు రూ. 450/- (నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే) ఆన్‌లైన్ చెల్లింపు గేట్‌వే ద్వారా చెల్లించాలి. సమాచార బులెటిన్ ఇప్పటికే 05.03.2026 నుండి https://deecet.cdse.telangana.gov.inలో అందుబాటులో ఉంది. ఏదైనా సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నంబర్: 8317567404కు కాల్ చేయవచ్చు.

**సర్వే నెంబర్లు మార్చి ప్లాట్లకు లైన్‌క్లియర్ చేసిన సబ్ రిజిస్ట్రార్**
**డాక్యుమెంట్ రైటర్ మధ్యవర్తిత్వంతో భారీ భూ దందా**
**బోడుప్పల్‌లోని సర్వే నెంబర్ 69లో ఎన్నెన్ని బాగోతాలో..!!**
**ముస్లిముల భూమిని పహాణీల ఆధారంగా ఇతరులకు కట్టబెట్టిన వైనం**
**సుమారు 40 కోట్ల విలువైన రెండెకరాల వక్ఫ్ స్థలానికి ఎగనామం**
**గతేడాది కాలంలో సబ్ రిజిస్ట్రార్‌పై ఇలాంటివెన్నో విమర్శలు**
**పత్రాలూ పహాణీలు.. సర్వేలూ రిపోర్టులు.. ఫిర్యాదులూ వినతులూ..**

**"ఇలాంటివి ఎన్ని ఉన్నా కాదేదీ కబ్జాకనర్హం అన్నట్టుగా మారింది బోడుప్పల్‌లో పరిస్థితి. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న నానుడికి భిన్నంగా పూజారే అన్నీతానై నడిపిస్తున్న తంతు ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేంద్రబిందువుగా మారింది. ఎలాంటి సమస్యలున్నా వాటన్నింటినీ తామే చక్క'దిద్దు'తామంటూ కొత్త ఒరవడికి తెరతీసిన వైనం ప్రస్తుతం ప్రతి ఒక్కరినీ నివ్వెరపరుస్తోంది. డాక్యుమెంట్ రైటర్ మధ్యవర్తిత్వంతో కోట్ల రూపాయల భూములను గుడ్డిగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా లేఅవుట్‌లోని సర్వే నెంబర్లనే దిద్ది.. సంబంధం లేని వ్యక్తుల పేర్లతో ఇతరులకు ఒక్కొక్కటిగా ప్లాట్లు కట్టబెడుతూ.. విలువైన స్థలాలను మాయంచేస్తున్న ఛమత్కారాలు చూడాలంటే బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69కి మళ్లీ వెళ్లాల్సిందే."**



బోడుప్పల్, మార్చి15(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడిపల్లి మండలం బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69లో భారీ భూ దందాకు తెరలేసిందని జనవరి 27, 29వ తేదీల్లో పతాక శీర్షికన వార్తా కథనాలు ప్రచురితం చేసిన విషయం విదితమే. దీంతో వెంటనే వక్ఫ్ బోర్డు స్పందించి అక్కడ ఎలాంటి కార్యకలాపాలు పాల్పడొద్దని సంబంధిత అధికారులకు నోటీసులు సైతం జారీచేసింది. ఈ అంశం ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో రిజిస్ట్రేషన్‌కు సిద్ధమైన ప్రక్రియ మొత్తం ఆగిపోయింది. ఇందులో హస్తం ఉన్న అధికారులు, కొందరు నాయకులు ఎక్కడికక్కడ తోకముడిచారు. సరిగ్గా నెలన్నర గడిచేసరికి నిబంధనలన్నీ బేఖాతరు చేస్తూ అదే సర్వేనెంబర్‌లో రిజిస్ట్రేషన్‌లకు శ్రీకారం చుట్టారు. భూమిని కొల్లగొట్టాలనుకున్న వ్యక్తులు డాక్యుమెంట్ రైటర్, సబ్ రిజిస్ట్రార్, ఇతర కొందరితో కుమ్మక్కై ఈ తంతు పూర్తిచేసేందుకు పూనుకున్నారు. వాస్తవానికి 57, 69 సర్వేనెంబర్‌తో లేఅవుట్ ఉండగా.. 69ను దిద్ది అక్కడ 58గా మార్చారు. 58లోనే 36 ప్లాట్లు ఉన్నట్టుగా దాన్ని సవరించారు. గతంలో తహసీల్దార్లు, సర్వేయర్లు ఇచ్చిన రిపోర్టులను సైతం తుంగలో




తొక్కేసి, ఏకంగా సర్వేనెంబర్‌నే మార్చి భూములను కొల్లగొట్టేందుకు మార్గం సుగమం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్ విజయ జ్యోతి, డాక్యుమెంట్ రైటర్ నందీశ్వర్ గౌడ్, మేడ్చల్ జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి పాత్ర కీలకంగా ఉన్నట్టు తెలుస్తోంది.

### ఉన్న పేర్లను, ఓనర్లను మార్చేశారు..!


57, 69 సర్వేనెంబర్లతో కూడిన లేఅవుట్‌ను 57, 58గా మార్చడం ఒక



భాగమయితే.. సర్వేచేసిన రెండో రిపోర్టు ఆధారంగా ఎలా రిజిస్ట్రేషన్ చేశారన్నది ప్రశ్న. 69లో 1 నుంచి 36 ప్లాట్లు ఉండగా.. అందులో 36 నెంబర్ ప్లాటును 58లో చూపెడుతూ ఓ మాజీ ప్రజాప్రతినిధి కుమారుడి పేరిట ఫిబ్రవరి 18న ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్‌ను అడిగితే 'అన్నీ లెక్కప్రకారమే చేశాం. మీరేమైనా చేసుకోండి' అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడటం గమనార్హం. సుమారు 40 కోట్ల విలువైన ఆ భూమి తాలుకు భారీఎత్తున ముడుపులు అందడంతోనే సబ్ రిజిస్ట్రార్ సైలెంట్‌గా పనిచేసుకుంటూ పోతున్నారని బోడుప్పల్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రిజిస్ట్రేషన్ చేసిన ప్లాటు కూడా ముస్లిముల పేరుతో ఉండగా.. సంబంధం లేని వ్యక్తుల పేరుతో, పహాణీల ఆధారంగా మరో వ్యక్తికి కట్టబెట్టడం ఎలా సాధ్యమైందో సదరు అధికారులకే తెలియాలి. ఈ వ్యవహారంలో గతం నుంచి ఉన్న పత్రాలను, నివేదికలను పరిశీలించిన కొందరు అధికారులు ప్రస్తుతం జరుగుతున్న రిజిస్ట్రేషన్లను చూసి 'ఇదెలా సాధ్యమైందంటూ' ముక్కున వేలేసుకుంటున్నారు.

### గుడ్డిగా రిజిస్ట్రేషన్.. తర్వాత పోలీసులకు ఫిర్యాదు

వక్ఫ్ బోర్డు నోటీసులు, ఒరిజినల్ లేఅవుట్ పట్టకుండా సర్వేనెంబర్ 69లోని భూములను ఇతరులకు కట్టబెడుతున్న వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ రైటర్ కీలకంగా ఉన్నట్టు వినిపిస్తోంది. అయితే గతంలోనూ సబ్ రిజిస్ట్రార్ విజయజ్యోతి తీరు ఎన్నో విమర్శలకు దారితీసింది. బోడుప్పల్ శ్రీలక్ష్మీనగర్‌లో దాదాపు 60 లక్షల విలువైన ప్లాటును సంబంధం లేనివారితో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అసలు యజమాని వచ్చి నిలదీయడంతో గతేడాది అక్టోబర్‌లో ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఛార్జిషీట్ వేయాలని పదేపదే కోరినా.. 'మీరు చేసిన తప్పుడు రిజిస్ట్రేషన్‌కు మేమెందుకు బాధ్యత వహిస్తాం' అంటూ పోలీసులు నిజాయితీ చాటుకున్నారు. ప్రస్తుతం ఆ స్థల యజమాని ఒత్తిడి చేస్తుండటంతో సబ్ రిజిస్ట్రార్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. అదేవిధంగా, బోడుప్పల్‌లోని ఒక ఎకరా స్థలంలోని 20 ప్లాట్లకు నిబంధనలకు విరుద్ధంగా తెచ్చిన ఎల్ఆర్ఎస్‌తో రిజిస్ట్రేషన్ చేశారు. 20 కోట్ల రూపాయలు విలువైన ఆ భూమికి పర్మిషన్లు దొడ్డిదారిన



వచ్చినట్టు హెచ్ఎండీఏ అధికారులు కూడా భావిస్తున్నారు. ఈ విషయమై హెచ్ఎండీఏ నుంచి ఇంకా రిపోర్టు రాకపోయినా 'రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందో' అధికారులు ఆరా తీస్తున్నారు. మేడ్చల్‌కు జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి అండదండలతోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందన్నది కాదనలేని సత్యం..!

# "కార్యా 'దర్శనం లేకపోయే, సమయపాలన పాటించని కార్యదర్శులు

**అటకెక్కిన ప్రజాపాలన 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.**
**ఫేస్ రికగ్నిషన్ను దుర్వినియోగం చేస్తున్న వారిపై కలెక్టర్ దృష్టి పెట్టాలి.**
**మండల అధికారుల సహకారమే కార్యదర్శుల ఆయుధం.**
**విలేఖర్ల ఫిర్యాదుతో ఆదివారం కార్యాలయాలకు పరుగులు పెట్టిన కార్యదర్శులు.**

అనంతగిరి, మార్చి 16 (విజన్ ఆంధ్ర): ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లాలన్న సంకల్పంతో ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ పంచాయితీ లక్ష్యం నెరవేరడం లేదు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కార్యదర్శులు తమ విధులు ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు.అధిక శాతం మంది ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. మరికొందరు హాజరు పట్టికలో సంతకాలు చేసి కార్యాలయాల్లో లేకుండా ఉడాయిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న పంచాయతీ కార్యదర్శులు అనధికారికంగా విధుల నిర్లక్ష్యంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు లేక కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న కార్యాలయం ప్రజలకు సమాధానం చెప్పే అధికారులు లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామపంచాయతీ అధికారులు సమయపాలన పాటించడం లేదని,ఎప్పుడు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నయని ప్రజలు వాపోతున్నారు.గ్రామంల్లో సమస్యను ఎవరికి చెప్పుకోవాలి తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ పంచాయితీ కార్యదర్శి సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి మండల వసూలు డిమాండ్ చేస్తున్నారు.



అటకెక్కిన ప్రజాపాలన 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

గ్రామాల్లో ప్రస్తుతం అపరిశుధ్యం నెలకొంది. గ్రామ శివారు ప్రధాన వీధుల్లో చెత్త కుప్పలు స్వాగతం పలుకుతూ పరిసర నిర్వాసితు లకు ఇబ్బందిగా మారుతున్నాయి. చిన్న పంచాయతీల్లో సైతం ప్రభుత్వం పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేప దుతున్నా ప్రజల్లో అవగాహన లోపానికి సిబ్బంది నిర్లక్ష్యం తోడై సమస్య తీరడం లేదు. గ్రామంలో పలు వీధుల్లో గల చేతిపంపుల చుట్టూ ఉండే పరిశుభ్రత సమస్య చెప్పవలసినవి కావని తీవ్ర అపరిశుధ్యం మధ్య నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నా యని, దీని వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.అడుగడుగునా డ్రైనే జీలు చెత్తతో నిండి ఉన్నాయి.పలు వీధుల్లో నెలల తర బడి పోగుబడి ఉన్న చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి.పరిస్థితికి తగ్గట్టుగా గ్రామాల్లో ఎక్కడ చూసినా కనీసం బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానరావడం లేదు.ఈ సమస్యలు పరిష్కరించడానికి పంచాయతీ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ దృష్టి సారించకపోవడం దురదృ ష్టకరమైన విషయం.గ్రామంలో పారిశుధ్యం గురించి మండల స్థాయి అధికారులు కూడా పట్టించుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు.గ్రామంలో పారిశుధ్యం గురించి పట్టించుకో వాల్సిన అధికారులు మచ్చుకైనా పట్టించుకున్న సంఘట నలు లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధు లు పారిశుధ్యంపై దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

### విలేఖర్ల ఫిర్యాదుతో ఆదివారం కార్యాలయాలకు పరుగులు పెట్టిన కార్యదర్శులు

గ్రామ పంచాయతీలను అనంతగిరి విలేఖర్ల బృందం ఆదివారం పరిశీలించగా కార్యదర్శుల నిర్లక్ష్యం బట్టబయలైంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది దీనిలో భాగంగా అధికారులకు,ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు సెలవు దినాలు రద్దు చేస్తూ ఆదివారం సైతం విధుల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మాకు అవసరంలేదు అన్నట్టు మండల కార్యదర్శులు 10 దాటండి కార్యాలయాలకు హాజరు కావడం లేదు.సమయపాలన పాటించడం లేదని ఎవరైనా మండల అధికారులకు సమాచారం ఇస్తే ఏదో సాకులు చెబుతూ బురిడీ కొట్టిస్తున్నారు.దీనికి తోడు మండల అధికారులు సైతం సహకరించడంతో కార్యదర్శులకు ఆయుధంగా మారి అలసత్వానికి అడ్డు అదుపు లేకుండా పోయింది.

ఫేస్ రికగ్నిషన్ను దుర్వినియోగం చేస్తున్న వారిపై కలెక్టర్ దృష్టి పెట్టాలి

పంచాయతీ రాజ్ అధికారులు సమయపాలన పాటిస్తూ విధుల నుంచి డుమ్మాలు కొట్టకుండా,గ్రామాల్లో సేవలు అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ ముఖ గుర్తింపు హాజరు ఫేస్ రికగ్నిషన్ యాప్ విధానాన్ని అమలులోకి తెచ్చింది.విధానం ప్రకారం ప్రతీరోజు పంచాయతీ కార్యదర్శులు తాము విధులు నిర్వహిస్తున్న గ్రామం నుంచే ఉదయం 10 గంటల లోపే ఫేస్ రికగ్నిషన్ ద్వారా పంచాయతీ రాజ్ యాప్లో హాజరు నమోదు వేసుకోవాలి.అయితే కొందరు పంచాయతీ కార్యదర్శులు విధులకు ఎగనామం పెడుతూ డిజిటల్ అటెండెన్స్ యాప్ను దుర్వినియోగం చేస్తున్నట్లు సమాచారం...? కార్యాలయంలోనే ఉన్నట్లు తీసిన ఫొటోను యాప్లో పెడుతూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించి ఫేస్ రికగ్నిషన్ యాప్ దుర్వినియోగం చేస్తున్న కార్యదర్శులు పైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## సిలిండర్లను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**- కృత్రిమ కొరత సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది**
**-ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్**



కాగజ్ నగర్/ఆసిఫాబాద్ (విజన్ ఆంధ్ర): జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదని, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, జిల్లాలో ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అక్రమంగా సిలిండర్లను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ నిల్వలు జరగకుండా, మధ్యవర్తులు అధిక ధరలకు విక్రయించకుండా ప్రత్యేక నిఘా ఉంటుందని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ బాయ్స్ అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## వేముల నాగరాజును పరామర్శించిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 16( విజన్ ఆంధ్ర ) : మోకాలు గాయంతో చికిత్స పొందుతూ హనుమ కొండలోని స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజును తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. హన్మకొండ రామ్ నగర్ లోని నాగరాజు నివాసానికి చేరుకున్న ఆయన, నాగరాజు ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. గాయం మానటానికి మరి కొంతకాలం పడుతుందని, అప్పటివరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు నాగరాజు శ్రీనివాసరెడ్డికి వివరించారు. త్వరలోనే పూర్తిగా కోలుకుని రోజువారి పనిలో నిమగ్నం కావాలని శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.